నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 17, మార్చి 2024 | 16 పేజీలు




## గోవర్ధనగిరిధారి అలంకారంలో దర్శనమిచ్చిన యాదగిరీశుడు

ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు

వివరాలు 16 పేజీలో...





# మోగిన ఎన్నికల.. నగారా

- మే నెల 13న ఎన్నికలు
- జూన్ నెల 4న ఫలితాలు
- శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు బంద్
- అమలులోకి వచ్చిన ఎన్నికల నియమావళి



**భువనగిరి, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ శనివారం కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది.2024 జాతీయ సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది.శనివారం నుంచి ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో ప్రభుత్వ పరమైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.ప్రారంభోత్సవాలు వంటివి నిర్వహించకూడదని జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి కలెక్టర్ హనుమంతు కే.జెండగే పేర్కొన్నారు.సభలు సమావేశాలు వంటివి నిర్వహించుకోవాల్సి వచ్చినా, తప్పనిసరిగా ఎన్నికల అధికారి అనుమతి ఉంటేనే నిర్వహించాల్సి ఉంటుంది.కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 18వ తేదిన పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవుతుంది.ఆ రోజు నుంచి నామినేషన్లు వేయడం ప్రారంభించి ఏప్రిల్ 25వ తేది వరకు నామినేషన్లు స్వీకరిస్తారు.

వివరాలు 2లో..

## కోడలా .. యమకింకరురాలా ..



- కర్కశంగా మారిన కోడలు
- ఆస్తిపై అక్కస్సుతో అత్తనే కడతేర్చిన వైనం
- విచక్షణారహితంగా కర్రలతో దాడి
- ఎం.తుర్కపల్లిలో చోటుచేసుకున్న ఘటన

16లో..

*భువనగిరి/గుండాల, ప్రభాతవార్త :* గత ఏడాది మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలు అన్నదాతలను నిలువునా నిండా ముంచాయి. చేతికందొచ్చిన అకాల వర్షాలు అన్నదాతలను నిలువునా నిండా ముంచాయి. చేతికందొచ్చిన పంటలు కళ్ళెదుటనే నేలపాలైంది. ఆపద కాలంలో అక్కున చేర్చుకోవాల్సి న అధికారులు మొక్కుబడిగా నివేదికలు తయారు చేసి చేతులు దులుపుకోవడంతో ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం యాదాద్రి భువనగిరి జిల్లాలో కొందరి రైతులకే పరిమితం అయ్యింది. అకాల వర్షాలకు వాస్తవానికి పంట నష్టపోయిన రైతులందరికి పరిహారం మంజూరు కాలేదు. గత సంవత్సరం మార్చి 18, 19, 21, 22, 24, 25, 26, ఏప్రిల్ 4న వర్షాలతో జిల్లా వ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది.

## కొందరికే పరిమితమైన పంట నష్టపరిహారం

వివరాలు 2 పేజీలో...



- ప్రతిపాదనలు పంపి చేతులు దులుపుకున్న అధికారులు
- జిల్లాలో నిలిచిపోయిన రూ.5.20కోట్ల పరిహారం
- ఏడాదిగా ట్రెజరీకి పరిమితమైన పంట నష్టం పరిహారం



## నామినేటెడ్ పదవుల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత

- పైరవీలు మాని ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలి
- రూ.కోటి 64 లక్షలతో హుజూర్‌నగర్, కోదాడ ఆస్పత్రులకు సిటి స్కానింగ్ యంత్రాలు
- హుజూర్‌నగర్‌లో రూ.37 కోట్లతో ఐటిఐ కళాశాల
- కోదాడ, హుజూర్‌నగర్‌కు మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు

2లో..

**హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త** రాష్ట్రంలో, జిల్లాలోని నామినేటెడ్ పదవుల్లో మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుందని పౌరసరఫరాలు, నీటిపారు దలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# మోగిన ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి

ఏప్రిల్ 26న వచ్చిన నామినేషన్లు స్క్రూట్నీ చేస్తారు. ఏప్రిల్ 29వ తేదిన ఎవరైనా నామినేషన్ వేసిన వారిలో ఉపసంహరించుకునే ఉద్దేశం ఉంటే ఆరోజు ఉపసంహరణ చేసుకోవచ్చు.ఇక తెలంగాణలో 17లోక్‌సభ స్థానాలకు ఇటీవల ఖాళీ అయిన కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక మే 13వ తేదిన ఒకేరోజు ఎన్నికలు జరగనున్నాయి.మిగిలిన రాష్ట్రాల్లో ఇంకా దశలవారీగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండడంతో మే13న ఓట్లు వేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఓటర్లు ఎన్నికల ఫలితాల కోసం సుదీర్ఘంగా జూన్4వ తేది వరకు ఎదురుచూడాల్సి ఉంటుంది.అంటే ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదిన వెలువడనున్నాయి

**ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల చేసిన నేపథ్యంలో ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో ప్రత్యేక



సమావేశం అయ్యారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని 24,48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రైవేటు స్థలాల్లో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, ప్రకటనలు, కటౌట్‌లను తొలగించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 1950 ద్వారా, కంట్రోల్ రూం ద్వారా ఇచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీ.విజిల్ యాప్ ద్వారా నిత్యం ఫిర్యాదులను 100 నిమిషాలలో పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్‌ఎస్‌టీ టీంలు క్షేత్రస్థాయిలో ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను విస్మరిస్తూ బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించవద్దని, క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పీ.బెన్‌షాలోం, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులతో విద్యుత్ లైన్ మళ్లింపు



**ఆత్మకూర్(ఎస్),16మార్చి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో విద్యుత్ 11కెవి లను ఇళ్లపైనుండి,పాఠశాలల పైనుండి వెళుతుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రత్యేక నిధులతో శనివారం విద్యుత్ లైన్ మళ్లింపు కార్యక్రమం చేపట్టారు.ఎన్నో ఏళ్లుగా ఎందరో పాలకులు తమ బిసి కాలనీలలో ఇళ్లపై ఉన్న విద్యుత్ లైన్ సమస్యను చెప్పినా పట్టించుకోలేదని,మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి సహకారంతో 6 లక్షల రూపాయల నిధులతో ఇళ్లపై ఉన్న 11 కెవి విద్యుత్ లైన్‌ను మళ్లించారు.ఇందుకు సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఐరుగు మనిషా మధుకర్,ఫాతిమాఫయాజ్,మండడి రాఘవరెడ్డి,మల్లారెడ్డి, ఐరుగు లచ్చయ్య, వెంకన్న,భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత



మొదటి పేజీ తరువాయి

శనివారం హైదరాబాద్‌లోని నివాలయంలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన పిసిసి సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ పార్టీల, ఎంపిపి, జడ్పీటిసి, సర్పంచ్‌లు పార్టీ రాజకీయాలు, అభివృద్ధి విషయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటానని, నాయకులు పైరవీలు పక్క నపెట్టి స్థానికంగా ప్రజల,మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సహాయపడాలని కోరారు.హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో ఇతర పార్టీలనుంచి కాంగ్రెస్‌లో చేరికల కార్యక్రమం ముమ్మరం చేయాలని పార్టీ నాయకులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. రెండు నియోజకవర్గాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో పేదల వైద్య సేవలు అందించడం కోసం ఆస్పత్రులకు సిటిస్కాన్ యంత్రాల కోసం రూ .6 కోట్ల 24లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో వైద్య పరికరాలకై మరో రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు తెలి పారు. నియోజకవర్గంలో రైస్ మిల్లులు, సిమెంట్ ఫ్యాక్టరీలు ఉండటం వల్ల హుజూర్‌నగర్‌లో రూ.37 కోట్లతో ఐటిఐ కళాశాలకు భవన నిర్మాణంకోసం మంజూరు చేయడం జరిగిందని, ఇందుకోసం 5 నుంచి 10 ఎకరాల అనువైన స్థలసేకరణ కోసం రెవిన్యూ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే హుజూర్‌నగర్, కో దాడ నియోజకవర్గాలకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కోసం కృషి చేస్తున్నానని, ఈరెండు పాఠశాలలకోసం కోదాడలో 20 ఎకరాలు, హుజూర్‌న గర్‌లో 20 ఎకరాల స్థలం సేకరణ ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రెండు నియోజకవర్గాల్లో కొత్తగా ఏర్పాటైన మండల కార్యాలయాలకు పరిపాలన భవనా లను మంజూరు చేసేందుకు కృషి సలుపుతున్నట్లు తెలిపారు. రేగ్గకుంట వద్ద చెక్ డ్యాం నిర్మాణంకోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. రెండు నియోజ కవర్గాలలో ఎక్కడ చెక్ డ్యాంలు అవసరమైనా వాటికి అవసరమైన ప్రతిపాదనలు చేస్తున్న ట్లు ఈ సందర్భంగా వివరించారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గా లలో వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకై ఎస్‌డిఎఫ్, డిఎంఎఫ్‌టి, 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల ని ఆయాప్రాంతాల అధికారులను, ప్రజా ప్రతినిధులకు ఆదేశాలిచ్చారు. ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్, డిఎంఎఫ్‌టి, ఎంఎన్‌ఆర్‌ఈజిఎస్, ఎస్‌డిఎఫ్ నిధులతో మ ంజూరైన రహదారులు, డ్రైనేజీలు, బ్రిడ్జిలతోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల సదుపాయాల పనులను తక్షణమే పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. పులిచింతల ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ తగ్గితే అందుకు అనుగుణంగా పైప్‌లైన్లు వేసి పూర్తిస్థాయిలో సాగు, తాగునీరు అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులను కోరారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపిపి కార్యాలయం ఎదుట డివోటి పద్ధతిలో దుకాణాల సముదాయం నిర్మాణానికి త్వరలోనే అధికారికంగా అనుమతులు, నిధులు విడుదల చేస్తామన్నారు. మోతె, నడిగూడెం, మునగాలలకు ప్రత్యేక వ్యవసాయ మార్కెట్లు, అనంతగిరి హైస్కూల్ నూతన భవనం, హుజూర్‌నగర్ పోలీస్ సర్కిల్ కార్యాలయం శిథిలావస్థకు చేరిందని, మరమ్మతులు చేయించాలని స్థానిక నాయకులు మంత్రిని కోరగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఇంటికి నిప్పంటించిన కొడుకు



తల్లిపై దాడికి యత్నించి బట్టలకు నిప్పంటించిన వైనం

మంటలు ఆర్పడానికి వచ్చినవారిపై బెదిరింపులు

ఫైర్ ఇంజన్ సహకారంతో మంటలు ఆర్పిన గ్రామస్తులు

**ఆత్మకూర్(ఎస్),16మార్చి,ప్రభాతవార్త:**

మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని తన తల్లిపై దాడికి యత్నించి, తల్లి తప్పుకోవడంతో బట్టలకు నిప్పంటించి ఇల్లు తగలబెట్టిన సంఘటన మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిలుకూరు బాలయ్య ,ఉప్పలమ్మల ఏకైక కుమారుడు విక్రమ్ ఆటో నడుపుతూ మద్యానికి బానిసై తరచూ తల్లిదండ్రులను మద్యం డబ్బులకోసం వేధించేవాడు.విక్రమ్ గత రెండు రోజులుగా తన తల్లిని మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నాడు.ఈ క్రమంలో శనివారం తల్లి ఉప్పలమ్మను డబ్బులు ఇవ్వాలంటూ దాడికి యత్నించగా,ఆమె తప్పించుకున్నది.ఆ కోపంతో మద్యం మత్తులో ఉన్న విక్రమ్ తన ఇంట్లోని బీరువాలోని తల్లి బట్టలను తీసి తగులబెట్టాడు.ఆ మంటలు కాస్తా ఇంటికి అంటుకొని ఇంట్లో సామాన్లతోపాటు బట్టలు పూర్తిగా కాలిపోయాయి. చుట్టుపక్కలవారు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించగా,వారిని అడ్డుకుని నా ఇల్లు నాఇష్టం అడగడానికి మీరెవరు అంటూ వారిని బెదిరించినట్లు గ్రామస్తులు తెలిపారు. చివరకు ఫైర్ ఇంజన్ సహకారంతో మంటలు ఆర్పారు.కాగా అప్పటికే ఇల్లు దాదాపు గోడలు ,స్లాబ్,పగుళ్ళు ఏర్పడ్డాయి.ఇంటినుండి మంటలు రావడంతో విక్రమ్ అక్కడి నుండి పరారయ్యాడని తెలిపారు.

## కొందరికే పరిమితమైన పంట నష్టపరిహారం

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని తొమ్మిది మండలాల పరిధిలోని 7,474 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలకు మాత్రమే ప్రభుత్వం పంట నష్టం వాటిల్లిందని పరిహారం విడుదల చేసింది. వ్యవసాయ అధికారులు పంపిన నివేదికల ప్రకారం 6,470 మంది రైతులకు 7కోట్ల49లక్షల38వేల 500 లను మంజూరు చేసింది. అయితే ప్రభుత్వం కేవలం మార్చి 18,19 తేదీల్లో జరిగిన నష్టాపరిహారం విడుదల చేసింది. అది కూడా పూర్తి స్థాయిలో విడుదల చేయకపోవడంతో స్థానిక రైతులు క్షేత్రస్థాయిలను అధికారులు పనితీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. కాగా మార్చి 22 ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలతో జిల్లా వ్యాప్తంగా 44 51 మంది రైతులు నష్టపోయారని అందుకు గాను రూ.5,20,79,250లను విడుదల చేయాలని అదే సంవత్సరం సెప్టెంబర్ 23న జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సదరు నిధులు విడుదల చేయాలంటూ ట్రెజరీలో బిల్లులను జమ చేశారు. ఆరు నెలల గడిచిపోతున్నా సదరు బిల్లులకు అతీగతి లేకుండా పోవడంతో అన్నదాతలు పంట నష్ట పరిహారం నిధుల కోసం నిత్యం మండల కేంద్రంల్లోని వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్న కనికరించే నాథుడే కరువయ్యారు. మార్చి 18,19 తేదీల్లో కురిసిన వడగండ్లు, ఈదురు గాలులకు సుమారు 19,800 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఇందులో 19,000 ఎకరాల్లో వరి 800 ఎకరాల్లో పండ్లు, కూరగాయలు తోటలు ఉన్నాయి. అయితే ప్రభుత్వం విడుదల చేసిన పంట నష్టపరిహారం నిధులు సగం మంది రైతులకు కూడా జమ కాలేదు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.10వేల చొప్పున గత ప్రభుత్వం పరిహారం మంజూరు చేసింది. మార్చి 18,19 తేదీల్లో కురిసిన వర్షాలకు సంబంధించి మాత్రమే పరిహారం మంజూరైంది. జిల్లాలో సుమారుగా మరో 13 వేల ఎకరాలకు పంట నష్టపరిహారం ప్రభుత్వం నుంచి మంజూరు కావాల్సి ఉంది. కాగా గుండాల మండలంలోని వంగాల, తుర్కలషాపురం, గుండాల, రామారం, మర్రిపడగ తదితర గ్రామాల్లో అకాల వర్షాలతో సుమారు 2225 మంది రైతులకు సంబంధించిన సుమారుగా 2525 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం పరిహారం కోసం నివేదికలు పంపించారు. ఏడాది గడిచిపోతున్న నేటికి సగం మంది రైతులకు పంట నష్టపరిహారం నిధులు అందకపోవడంతో గ్రామాలకు వచ్చే అధికారులు కల్లా రైతు కుటుంబాలు మొరపెట్టుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోతుంది. జిల్లా స్థాయిలో ప్రతి మూడు మాసాలకు ఒకసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పంట నష్టపరిహారంపై పలు మండలాల ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయింది. నిరుడు అకాల వర్షాలు మార్చి, ఏప్రిల్ నెలలో అన్నదాతలను నిండా ముంచి ఏడాది గడిచిపోతున్న పంట నష్టం పరిహారం ప్రతిపాదనలు ట్రెజరీ కార్యాలయానికి పరిమితమైన వైనంపై ఇటీవల జిల్లా పరిషత్‌లో నిర్వహించిన జిల్లా సర్వసభ సమావేశంలో కొంతమంది ప్రజాప్రతినిధులు లేవనెత్తితే సంబంధిత అధికారులు సదరు పంట నష్టపరిహారం నిధులు ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సి ఉందని చెప్పి చేతులెత్తేసారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గత సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలు కురిసి అన్నదాతలకు కడగండ్లను మిగిల్చిన పంటలకు నష్టపరిహారాన్ని అందించి ఏ మేరకు చేయూతను అందిస్తారో వేచి చూడాల్సి ఉందే.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికం: మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 16:

ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌కు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ అదేశాల మేరకు శనివారం హాలియాలో బైక్ ర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటర్‌లో ధర్నా చేపట్టి ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని కవిత అరెస్ట్ తీరును ప్రజలంతా తప్పుపడుతున్నారని, కవిత అరెస్ట్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ఒక రోజు ముందే కవితను అరెస్ట్ చేయడం బీజేపీ పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను తప్పుదోవ పట్టించి ఓట్లున దండుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయని అరోపించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, వడ్డే సతీష్‌రెడ్డి బిక్క్యనాయక్, జవ్వాజి



వెంకటేశ్వర్లు, నల్లగొండ సుధాకర్, ఉర్లగొండ వెంకటేశ్వర్లు, సురభి రాంబాబు, బత్తుల నరేందర్, సైదాచారి, బందిలి సైదులు, దుర్గారావు, కాశయ్య, హరికృష్ణ, మెరుగు రామలింగయ్య, కృష్ణారెడ్డి, రమేష్‌గయక్, బూడిద శేఖర్, రాంబాబు, కొత్తపల్లి శ్రీను, కార్తీక్, రతన్, శంకర్, రవి తదితరులు పాల్గోన్నారు.

# కవిత అరెస్ట్‌కు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 16:



ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్‌కు నిరసనగా హాలియా మున్సిపాలిటీలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ యువత అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల ముందు సుప్రీంకోర్టు అర్డర్లను కూడా ఈడీ అతిక్రమించి ఇంట్లోకి దౌర్జన్యంగా ప్రవేశించి అక్రమ అరెస్ట్ చేయడం సరికాందన్నారు. అనంతరం ప్రధాన విధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వడ్డే సతీష్‌రెడ్డి, రావులపాటి ఎల్ల్య, దొరేపల్లి వెంకటేశ్వర్లు, బండి రమేష్, అంజాద్‌ఖాన్, మక్బూల్, బెజవాడ కృష్ణ, పేర్ల సైదులు, మద్దిమడుగు మార్క్, మల్లీ, దేవరబోయిన వంశీ, శంకర్, శివ, క్రాంతి, అఖల్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్దే లక్ష్యంగా నిరంతర కృషి

: మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తు తరాలకు సౌకర్యాలు కల్పించేలా మాస్టర్ ప్లాన్‌తో ముందుకు పొవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పుర అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలో భాగంగా పట్టణ సమగ్ర స్వరూపాన్ని, రోడ్లు, అంతర్గత డ్రైనేజి, మంచినీటి పైపులైన్, వర్షాదార నీటిని ప్రత్యేక మళ్లింపు, పట్టణ ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా పుట్‌పాత్‌ల నిర్మాణం కోసం సర్వే కొనసాగుతుందన్నారు. పట్టణ ప్రగతిపై ఒక విజన్‌తో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ముందుకు ఆసగుతున్నాడన్నారు. పట్టణంలోని చౌటుప్పల్, లక్కారం, తంగడపల్లి చెరువులను పూర్తి స్థాయిలో అధునీకరించి పర్యాటకులను, పట్టణ ప్రజలను ఆకట్టుకునే విధంగా సుందరీకరణ కోసం




రాజగోపాల్‌రెడ్డి సమగ్ర ప్రణాళికను రూపొం దించారన్నారు. ఇప్పటికే సాంకేతిక వినుపులతో అంచనాలు రూపొందిస్తున్నామని తెలిపారు. చౌటుప్పల్ ఊర చెరువు లోతట్టు ప్రాంత ప్రజల శాశ్వత ముంపు సమస్యల నుంచి విముక్తి కల్పించేందుకు ఎగువన ఉన్న లక్కారం చెరువు నుంచి మిగులు జలాలను నేరుగా తంగడపల్లి చెరువులోకి వరద కాలువ నిర్మించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పట్టణ వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం దాదాపు 80 శాతం పూర్తి అయ్యాయని, కొన్ని వార్డుల్లో మిగిలిన సిసి రోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణం త్వరలో పూర్తి చేయన్నుట్లు వివరించారు. వేసవిలో నీటి ఎద్దడి తెల్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అవసరమైన చోట బోర్లు వేయించడం, అద్దె బోర్లను తీసుకోవడం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టడం లాంటి సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూగర్భ జలాలు పడిపోవడం, కృష్ణ జలాల సరఫరాలో తగ్గుదల, ఉన్న బోర్లు అడుగంటి పోవడం లాంటి సమస్యలతో నీటి సమస్య ఉత్పన్నం అయినా ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపటిటనట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, సందగల్ల విజయ సతీష్, పోలోజు వనజ తదితరులున్నారు.

# స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలి

చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త



స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పబ్బు రాజుగౌడ్‌లు అన్నారు. చౌటుప్పల్ ప్రీమియం లీగ్ టోర్నమెంట్స్ స్పాన్సర్స్ అయిన వారు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయ దేవేందర్, ఉబ్బు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, బొబి ళ్ల మురళి, కాంశెట్టి భాస్కర్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల సతీష్, పోలోజు శ్రీధర్‌బాబు, రావుల స్వామి, మొగుదాల రమేష్, పందుల రమేష్, పందుల రాజేష్, ఇప్ప వెంకటేశం, చామకూర యాదయ్య, బత్తుల లింగస్వామి, సురిగి శ్రీనివాస్, చింతల సాయిలు, ఆలె చిరంజీవి, తోర్పునూరి నరసింహా, జ్ఞానేశ్వర్, కందగట్ల చరణ్, తూర్పుంటి రవి, ఆవుల యేసు, తోర్పునూరి రవి, ఎజాస్, ఆర్గనైజర్లు సుర్వి మహేష్, కేతరాజు మహేష్, కేతరాజు శ్రీకాంత్, అబ్దుల్ సమద్ తదితరులున్నారు.

# విద్యార్థులు కళాశాల నుంచే సేవాభవాన్ని కలిగి ఉండాలి

హాలియా, ప్రభాతవార్త. మార్చి 16:

విద్యార్థులు కళాశాల నుంచే సేవాభావాన్ని కలిగి ఉండాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్లగొండ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాంలో భాగంగా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. శనివారం కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్ అధ్యక్షతన మండల ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు జలసంరక్షణ కోరకు ఇంకుడు గుంతలు తీసుకునేలా ప్రొత్సహించాలని, పర్యావరణాన్ని పెంపొందించేందుకు చెట్లను పెంచేలా పరిశుభ్రత వాతావరణంలో జీవించేలా ప్రజలను చైతన్యపరచాలని విద్యార్థు



లకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అఫీసర్ రాజు, కౌన్సిలర్ అనుపమనరేందర్‌రెడ్డి, సైదులు, సంగీతరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త



ముదిరాజ్‌ల సంక్షేమానికై సిఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం హర్షనీయమని ముదిరాజ్‌లు స్థానిక పెద్దమ్మ తల్లి దేవాలయంలో శనివారం సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురలి, మొగుదాల రమేష్, చింతల సాయిలు, ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల ధినేష్, అన్నమోని గోవిందరాజు, గుండ్ల శంకరయ్య, బొబి ళ్ల శ్రీరాములు, బుట్టి యాదయ్య, ఎలమోని శ్రీనివాస్, ఆగయ్య, చంద్రయ్య, కాలేశ్వర్, రాజేందర్, శేఖర్, వెంకటేశం, కుమార్, పల్సం రవి, సొప్పరి శంకర్, ఆలయ అర్చకులు విజయ్‌కృష్ణ శర్మ, చరణ్‌సాయిశర్మ తదితరులున్నారు.

# లక్ష్మీనర్సింహాస్వామి అన్న ప్రసాద వితరణ

బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో శనివారం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. మేడిపల్లికి చెందిన దేవరాయి యాదగిరి-సధాలక్ష్మీ, కుషాల్ వికాస్, దీక్షిత్, పోచమ్మ పరశురాం, ప్రభాకర్ కుటంఉబ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాచమల్ల శ్రీనివాసులు, బచ్చు అశోక్‌కుమార్, సోము రమేష్, డబ్బీకార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, మడుపు రాకేష్, సిలువేరు భానుప్రసాద్, రసాల బద్రి తదితరులున్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 16 ప్రభాతవార్త

ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో శనివారం నారాయణపురంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి.షబ్బీర్ అలీ, జక్కిడి చంద్రారెడ్డి, సత్తుపల్లి యాదయ్య, మినుగు గోపాల్, అంతటి స్వామి, ఏపూరి శివయ్య, చిలివేరు కృష్ణ, వంశీ, శివ, నాగదేవతలు తదితరులున్నారు.



## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

నడిగూడెం, మార్చి16, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెంలో ఈ నెల 18 నుంచి ప్రారంభించనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తహసిల్దార్ హేమమాలిని అన్నారు. స్థానికంగా శనివారం ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు, ఇన్విజిలేటర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని వేసవి దృష్ట్యా వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి మాస్ కాపింయింగ్ తావులేకుండా పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాల కేంద్రంలో 141 మంది విద్యార్థులు బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో 157 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ఇమామ్, ఎస్సై అజయ్‌కుమార్, ఛీఫ్ సూపరింటెండెంట్‌లు సీ.హెచ్.ధనవిజయలక్ష్మి, శోభన్‌బాబు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు రాములు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిత తనిఖీ చేసిన జడ్పీసీఈవో

అనంతగిరి ప్రభాతవార్త:



సోషల్ మీడియాలో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ హిందుమతి డ్యూటీ పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందడంతో జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆదేశాల మేరకు అనంతగిరి ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది సరైన సమయపాలన పాటించడం లేదని అదేవిధంగా విధుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా డ్యూటీకి డుమ్మ కొడుతూ వేతనాన్ని పూర్తిస్థాయిలో పొందుతున్నారని సమాచారం రావడంతో జెడ్పి సీఈవో వివి అప్పారావు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దీనిలో భాగంగా ఎంపీడీ నాగేశ్వరరావుతో పాటు కార్యాలయం సిబ్బందికి డ్యూటీ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయం సిబ్బంది అందరికీ మోమొలు జారీ చేయమని ఆదేశాలు ఇచ్చారు.

## చేనేత ఉత్పత్తులను ఆదరించాలి

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



చేనేత ఉత్పత్తులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్ పేర్కొన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో భావన ఋషి చేనేత హస్తకళ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాంప్రదాయ బద్ధమైన చేనేత ఉత్పత్తులను ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం పలు రకాల ప్రయోజనాలను అందిస్తుందన్నారు. చేనేత కళాకారులను తోచిన విధంగా ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో వస్త్ర ప్రదర్శన నిర్వాహకులు ఒరుగంటి పాండు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టు నిరసిస్తూ రాస్తారోకో

మునగాల ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మునగాలలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం కక్షపూరిత చర్యతో అరెస్టుకు పూనుకుందన్నారు. బీఆర్ఎస్ బలోపేతం దెబ్బతీసేందుకు ఈ చర్యలకు పూనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అజయ్‌కుమార్, సత్యనారాయణ, రమేష్, కృష్ణ, వెంకటరెడ్డి, సీతా రాములు, నరసింహారావు, ఉపేందర్‌రావు, సైదా బ్రహ్మం, రామయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్థలం కేటాయించాలని తహసిల్దార్‌కు వినతిపత్రం

మునగాల ప్రభాతవార్త:

మునగాల మండల కేంద్రంలో ఎస్సీలకు సంబంధించిన అంబేద్కర్ భవనం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నేషనల్ హైవే విస్తరణలో కోల్పోయిన



భవనాలు నిర్మించడానికి సరైన స్థలాం లేక నేటికి ఆ భవన నిర్మాణాలు జరగలేదు అని మునగాల గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవా సమితి సభ్యులు శనివారం మునగాల తహసిల్దార్‌కు నేషనల్ హైవే పక్కన ఉన్న విద్యుత్ ఉపకేంద్రం ఎదురుగా ఉన్న పాత ఎమ్మార్వో కార్యాలయం ఖాళీ స్థలం, లిఫ్ట్ ఇరిగేషన్ గోడౌన్ ఖాళ స్థలాలు నిరుపయోగంగా ఉన్నందన వెంటనే ఆ స్థలాలను ఈ భవన నిర్మాణాలకు కేటాయించాలని మునగాల తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్పి రామయ్య, ఎల్.నాగబాబు, ఎల్.రాజేష్, గట్టు గురుమూర్తి, యాతాకుల శ్రీకాంత్, వై.రవి, ఎల్.ఈతయ్య, ఎల్.చిన్న, సోంపంగు లింగయ్య, బండారు సుధాకర్, ఎల్.నవీన్, జి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠా మహోత్సవానికి అంకురార్పణ

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రధాన రహదారిపై గల శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణము గావించుకుని సకల దేవత విగ్రహాల ప్రతిష్టకు ముస్తాబయింది. ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ నేపథ్యంలో మొదటి రోజైన శనివారం ఉదయం స్వామివారి అనుజ్ఞ స్వీకరించి బాలలయం నుండి నాబి శిల బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి రామ్మూర్తి నగర్‌లో గల యాగశాల వరకు శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగ యాగశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పండితులచే సుసంభాషణలు నిర్వహించబడ్డాయి. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టా కార్యక్రమాలకు అంకుర్పారణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాకు బండి రంగా, రంగనాథ్, ప్రతిష్ట నిర్వహణ కమిటీ సభ్యులు వెంకట నారాయణ, మరి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, వెంపటి మధు, దంతాల నాగయ్య, దమయంతి తదితరులు పాల్గొన్నారు.



కోదాడ



వార్త

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

నడిగూడెం, మార్చి16, ప్రభాతవార్త :



స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు శనివారం ఏనుగుల విజయ్, పందిటి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఎస్సై అజయ్‌కుమార్ విద్యార్థినిలకు ఈ ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీకళ, కానిస్టేబుల్ భాస్కర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

నడిగూడెం, మార్చి16, ప్రభాతవార్త :



స్థానిక శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. విద్యార్థులు పలు రకాలైన ప్రోటీన్‌లు, విటమిన్‌లు, బలవర్ధక ఆహార పదార్థాలను ఇంటి వద్ద తయారు చేసుకుని పాఠశాలకు వచ్చి ప్రదర్శన నిర్వహించారు. వారు తెచ్చిన ఆహార పదార్థాలను ఒక చోట ఏర్పాటు చేసి గ్రామపెద్దను గురించి ప్రిన్సిపల్ సులోచన వివరించారు. పలు రకాల పిండి వంటలు, స్వీట్స్, ఆహార పదార్థాలతో విద్యార్థులు సందడి చేశారు. విద్యార్థుల మధ్య సమాఖ్యత స్నేహభావం, పెంపొందించడంతో పాటు ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సులోచన తెలిపారు. విద్యార్థులు సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. 40 రకాల ఆహార పదార్థాలతో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నడిగూడెం, మార్చి16, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారి నుంచి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ ప్రారంభించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి నిధులు మంజూరు చేయించడంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కొంత కాలంగా రోడ్డు అధ్వానంగా ఉండి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డు నిర్మాణంతో ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, కాసాని వెంకన్న, గుండు విజయరామారావు, రాము, శివకృష్ణ, తిరుమలి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్టుకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దహనం

*నల్లగొండ అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త :-*

జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా శనివారం పట్టణంలోని గడియారం సెంటర్లో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ సమయంలో తెలంగాణ ఆడబిడ్డను కావాలనే బిజెపి ప్రభుత్వం వేధింపులక గురి చేస్తుందని మండిపడ్డారు. ఈడీ అధికారులు ఎన్నిసార్లు పిలిచినా కూడా విచారణకు సహకరించిన ఎమ్మెల్సీ కవితను గతంలో అరెస్టు చేయమని చెప్పి పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ సమయంలో ఎలా అరెస్టు చేశారని ఆయన ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థల అధిపతి అయిన అదానికి శ్రీలంకలో దాదాపు ఐదారు వేల కోట్ల కాంట్రాక్టులు ఇప్పించినందుకు మోడీని అరెస్టు చయాలని ఈ విషయాన్ని స్వయంగా ఆ దేశ అధ్యక్షుడే చెప్పాడని ఆయన అన్నారు. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కై కవితను అరెస్టు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎన్ని కుట్రలు,



కుతంత్రాలకు బరితెగించిన కూడా ప్రజలే బుద్ధి చెపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపీపీ కరీం పాషా, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, కటకం సత్తయ్య గౌడ్ మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలి

– జిల్లా వాద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి



**నల్లగొండ అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త :-** ఈ నెల 18 సోమవారం నాటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న దృశ్య, విద్యార్థులంతా విజయవంతంగా పరీక్షలు పూర్తి చేయాలిన ఉద్దేశంతో తెలంగాణ గుర్తింపు పొందని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో నల్లగొండలోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయంలో శనివారం ఘనంగా ఆశీర్వాద పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ బొల్లారం భిక్షపతి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశని, పదవ తరగతిలో విద్యార్థులు సాధించిన మార్కులు ఉన్నత విద్యతోపాటు ఉద్యోగ అవకాశాల్లో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, అన్ని పరీక్షలకు అరగంట ముందు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఎక్కడా అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా అన్ని పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. తదుపరి విద్యార్థులకు హాల్ టికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదరిశ జి.వి.రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి లోక్ అదాలత్ ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.....ఎం.నాగరాజు

*నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:-*




నల్లగొండ జిల్లాలోని ఆయా కోర్టుల పరిధిలో 16వ తేదీ శనివారం నాడు మొదటి జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ లోక్ అదాలత్ను నల్లగొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గల అన్ని కోర్టుల ప్రాంగణములలో జాతీయ లోక్ అదాలత్ను నిర్వహిస్తున్నట్లు రాజీకి అర్హమైన కేసులను



కక్షిదారులు పరిష్కరించుకొని, తమ యొక్క విలువైన సమయాన్ని డబ్బును ఆదా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి మొదటి అదనపు జిల్లా జడ్జి, డి.దుర్గ ప్రసాద్, మూడవ అదనపు జిల్లా జడ్జి కే.కవిత, నాల్గొవ అదనపు జిల్లా జడ్జి, మెజిస్ట్రేట్స్ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్లో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 123 సివిల్ కేసులు, 4991 క్రిమినల్ కేసులు, 1,24,165 ప్రిలిటిగేషన్ కేసులను మొత్తం 1,29,279 కేసులు పరిష్కారమయినాయి. రూ.6,09,31,576 బాధితులకు నష్టపరిహారంగా అందచేశారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి


*నకిరేకల్, మార్చి 16, ప్రభాతవార్త:-*

నకిరేకల్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉమారాణి కృష్ణమూర్తి కూతురు వివాహ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెరుకు సుధాకర్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ కట్టంగూరు జడ్పిటీసీ తలారి బలరాం నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు అశోక చారి మరియు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

*నకిరేకల్, మార్చి 16, ప్రభాతవార్త:-*



నకిరేకల్ మండలంలోఇన మంగళపల్లి గ్రామానికి చెందిన చింతల వీరయ్య యాదవ్ యాదమ్మ కుమరుడు శివ కుమార్ యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మరియు బిజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

-కంకణాల ప్రవీణారెడ్డి



**నల్లగొండ అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త:-** గ్రామాలలో బాల్యవివాహాల నిర్మూలనకు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు కృషి చేయాలని ఐదవ స్థాయి సంఘం స్థాయి సంఘ సమావేశం చైర్మన్ కంకణాల ప్రవీణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ గర్భిణీ స్త్రీలకు, నవజాత శిశువులకు, బాలింతలకు నాణ్యతతో కూడిన పౌష్టికారాన్ని అందించుటకు అధికారులు చొరవ చూపాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన కోడిగుడ్లను సరఫరా చేయాలని కోరారు. మండలాలలో ఐసిడిఎస్ పరిధిలో నిర్వహించే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. సఖి కేంద్రాలలోకి వచ్చే బాధితులకు కేంద్ర నిర్వాహకులు కౌన్సిలింగ్లను ఇచ్చి వారిని సన్మార్గంలో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, ఐసిడిఎస్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలపై అవగాహన

*డిండి,మార్చి 16,ప్రభాతవార్త*



డిండి మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ కల్లు రేణుకారెడ్డి మాట్లాడుతూ పోషకాహారంలో భాగంగా చిరుధాన్యాలు,పప్పులు, ఆకు కూరలు, పండ్లు, కూరగాయాలు, రాగి జావను తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఐరన్, కాల్షియం అధికంగా ఉన్న ఆహారపదార్థాలను,పండ్లను తీసుకోవాలన్నారు. సమాజంలో పురుషులతోపాటు స్త్రీలకు సమానహక్కులు ఉన్నాయని, ఎవరూ కూడా మహిళలను చిన్నచూపు చూడొద్దన్నారు. విద్యార్థినులు పురుషులతో సమానంగా విద్యలో రాణిస్తూ మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. తల్లిదండ్రులు ఎవరుకూడా బాల్యవివాహాలను నిర్వహించొద్దన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,టీచర్లు, గ్రామస్తులు, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**మర్రిగూడ,16మార్చి,ప్రభాతవార్త:**



దామెర భీమనపల్లి గ్రామంలో 1వవార్డులో శనివారం సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ రోడ్డు పనులకు ఎన్జిఇస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలను గ్రామ మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్రెడ్డి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి సహకారంతో మంజూరు చేయించారు.ఈ కార్యక్రమంలో మలిగిరెడ్డి గోపాల్రెడ్డి, మునగాల జగాల్రెడ్డి, జిల్లా శంకర్, మలిగిరెడ్డి, వెంకట్రెడ్డి, యాదయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అడుగంటుతున్న బోర్లు..ఎండిపోతున్న వరి పొలాలు

...అయోమయంలో కౌలు రైతులు

*మర్రిగూడ,16మార్చి,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలంలో వేసిన యాసంగి వరి పొలాలు ఎండుముఖం పడుతున్నాయి.అక్కడక్కడ కౌలుకు చేస్తున్న రైతుల పరిస్థితి కడు దీనంగా మారింది.నేలను నమ్ముకుని ఆరుగాలం శ్రమించి పండించిన కౌలు రైతుల పరిస్థితి అయోమయంలో పడింది.బోర్లు అడుగంటిపోయి, ఎండిపోయాయి. మండలంలో ఈ యాసంగి సీజన్‌లో రైతులు 5వేల 78 ఎకరాలలో వరి పంటలు వేశారు. వర్షపాతం కొంత మేరకు వెనుకడుగు వేయడంతో భూగర్భ జలాలు కూడా అడుగంటిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.విద్యుత్ సరఫరాలో ఏమాత్రం ఇబ్బంది లేదంటూ ట్రాన్స్‌కో అధికారులు వెల్లడిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన నల్ల రా ములు గౌడ్ తనకున్న సొంతం ఎకరం భూమికి తోడుగా మరో 8ఎకరాలు కౌలుకు తీసుకుని వరి పంట వేశాడు. ఇటీవల బోర్లు అడుగంటి పోవడంతో 5 ఎకరాల భూమి ఇప్పటికే ఎండిపోయిందని రైతు నల్లరాములు లబోదిబోమంటున్నాడు.గత కొన్ని సంవత్సరాలుగా తాను కౌలుకు తీసుకుని వరి పంటలు



వేసుకుంటున్నానని, అయితే భూగర్భ జలాలు కొద్ది మేరకు అడుగంటగా, ప్రాజెక్టు కెనాల్ పనుల వల్ల బాంబుల మోతకు కొంత కదలిక వల్ల భూమిలో పరిణామాలు ఏర్పడ్డాయని,దీంతో పూర్తిగా అడుగంటి పంటకు నీరు అందక ఎండిపోయాయని ఆవేధన వ్యక్తం చేశారు.యాసంగి పంటను సంబంధిత అధికారలు విచారణ జరిపి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించాలని కౌలు రైతులు కోరుతున్నారు.

# ఘనంగా గాయత్రియజ్ఞం

...పూజలో పాల్గొన్న కర్నాటి విద్యాసాగర్

...కర్నాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

*చండూరు,16మార్చి,ప్రభాతవార్త:*





చండూరులో జరుగుతున్న మార్కండేయ జాతరలో భాగంగా ఆలయంలో గాయత్రి యజ్ఞాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్నాటి ఫౌండేషన్ చైర్మన్ ,పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్,కరుశ్రీ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరితోపాటు పలువురు దంపతులు పూజల్లో పాల్గొన్నారు.అనంతరం కర్నాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాన్నదానం నిర్వహించారు.అంతకుముందు ఆలయ కమిటీవారు కర్నాటి విద్యాసాగర్‌కు ఘన స్వాగతం పలికారు.జాతరలో భాగంగా ఆదివారం రథోత్సవం జరుగనుంది, కేరళవాయిద్య కళాకారుల సాంప్రదాయ డ్రమ్స్ ప్రదర్శన జరుగనుంది.ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయాల కమిటి చైర్మన్ రావిరాల నగేష్, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు పులిపాటి ప్రసన్న ,అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య,ఉపాధ్యక్షులు జూలూరు ఆంజనేయులు,పున్న ధర్మేంద్ర, గంజి శ్రీనివాసులు, సభ్యులు రాపోలు వెంకటేశం,చెరుపల్లి అంజయ్య రావిరాల ఓంకారం,రవిరాల శ్రీను, కలిమికొండ మహేష్, తిరందాసు గోపాల్, పులిపాటి గోపయ్య,గంజి నరసింహ,యువజన సంఘం అధ్యక్షుడు గంగాధర్,గంజి అశోక్,గంజి వెంకటేశం, సంగెపు శ్రీను, చిరంజీవి, గంజి భిక్షం,మస్న మల్లిఖార్జున్, కిరణ్, మణి, దస్స గణేష్, శ్రీకాంత్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడానికి కూలీ పనులకైనా సిద్ధం

...జిఎస్ఎస్

*చండూరురూరల్,16మార్చి,ప్రభాతవార్త:*

చండూరు మండలంలో ప్రభుత్వ మడిగెలు,,వెంచర్ల ద్వారా సంక్రమించిన ప్లాట్లు,ఇనాం భూములను అధికారుల సమన్వయ లోపాలతో అక్రమార్కులు ప్రభుత్వ ఆస్తులను యదేచ్ఛగా కొల్లగొడుతున్నారని గాంధీజీ సేవా సమితి అధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్ ఆరోపించారు. ఆయన శనివారం స్థానికంగా మాట్లాడుతూ అక్రమార్కులను న్యాయస్థానాల ద్వారానే అటకట్టించడం జరుగుతుందని ,ప్రజలను చైతన్యపరుస్తూ కోర్టు ఖర్చులకు అవసరమైన నిధులను సమకూర్చుకుంటామని తెలిపారు.కరపత్రాల ద్వారా అక్రమార్కుల దోపిడిని తెలుపుతూ ప్రభుత్వ ఆస్తులను ప్రజల చేత




కాపాడుకునే ఉధ్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరు కూడా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించే ఆలోచన రాకుండా ప్రజా చైతన్య కార్యక్రమాలను త్వరలో చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎస్ఎస్ ఉపాధ్యక్షులు ఎండి రఫీ, వడ్డేపల్లి భాస్కర్‌నాగర్,తమ్మడబోయిన సైదులు ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

....పిహెచ్‌సిలో వినతిపత్రం అందజేత

*మర్రిగూడ,16మార్చి,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశల సమస్యలపై,లెప్రసీ సర్వే బిల్లులు చెల్లించాలని కోరుతూ శనివారం డాక్టర్ ప్రణయ్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ఆశావర్కర్లు ఎంతో కష్ట నష్టాలకు ఓర్చి గత ప్రభుత్వం ఆదేశించిన లెప్రసీ సర్వేను నిర్వహించారని, ఐనప్పటికీ గత 2 సంవత్సరాలుగా సర్వే పెండింగ్ బిల్లు రాలేదని అన్నారు.వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, ప్రస్తుతం చేస్తున్న లెప్రసీ సర్వే టైం మార్చాలని కోరారు. వినతి పత్రం ఇచ్చినవారిలో ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకురాలు ఏర్పుల పద్మ,పగడాల బాలమణి, ఆంబోతు రోజా,తదితరులు ఉన్నారు.

# తంగెళ్ల పెద్ద లక్ష్మయ్య మృతి బాధాకరం

..ఎమ్మెల్యే బాలు నాయక్

*చింతపల్లి,16మార్చి,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగెళ్ల పెద్ద లక్ష్మయ్య మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ అన్నారు.శనివారం మండల పరిధిలోని హరిజనాపురం గ్రామంలో ఎమ్మెల్యే బాలు నాయక్ లక్ష్మయ్య పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ఎంపిటిసి కొండల్ యాదవ్,గిరి,జిల్లా నగేష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.






# కొరిమి ఓంకారంను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*చండూరు,16మార్చి,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ నూతన మండలాధ్యక్షుడిగా ఎన్నికైన కొరిమి ఓంకారంను పడమటి తాళ్ల కాంగ్రెస్ పార్టీ మాజి సర్పంచ్ మేకల వెంకన్న,గ్రామశాఖ జిల్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సోమ మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మా నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నం సింహ, పెద్దులు,గుండెగోని మల్లయ్య, జక్కర్తి శేఖర్,కాంగ్రెస్ పార్టీ యువకులు సోమ గిరి, జిల్లా భాను,ప్రశాంత్,మహేష్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*మర్రిగూడ,16మార్చి,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలం కొండూరు గ్రామానికి చెందిన ఈద పెద్ద నరసింహ మృతి చెందారు.ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే సామాజిక కార్యకర్త గ్రామానికి చెందిన బండి శేఖర్‌గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారి వెంట బండి జహంగీర్‌గౌడ్,తన్నీరు యాదయ్య,జాల వెంకటయ్య,పాలకూర జంగయ్య,బంటు యాదయ్య, డి.కృష్ణ ఉన్నారు.

# ఈ నెల 30 ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం

*మర్రిగూడ,16మార్చి,ప్రభాతవార్త:*

మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై ఎంపిటిసిలు అవిశ్వాస తీర్మానం కోరుతూ చేసిన ఫిర్యాదు మేరకు ఈ నెల 30న స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు చండూరు ఆర్డీవో సుబ్రమణ్యం శనివారంఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవిశ్వాసం ప్రకటించిన ఎంపిటిసిలు అందరూ విధిగా హాజరు కావాలని అన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలపై అవగాహన

*డిండి,మార్చి 16,ప్రభాతవార్త*



డిండి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ కల్లు రేణుకారెడ్డి మాట్లాడుతూ పోషకాహారంలో భాగంగా చిరుధాన్యాలు,పప్పులు, ఆకు కూరలు, పండ్లు, కూరగాయాలు, రాగి జావను తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఐరన్, కాల్షియం అధికంగా ఉన్న ఆహారపదార్థాలను,పండ్లను తీసుకోవాలన్నారు. సమాజంలో పురుషులతోపాటు స్త్రీలకు సమానహక్కులు ఉన్నాయని, ఎవరూ కూడా మహిళలను చిన్నచూపు చూడొద్దన్నారు. విద్యార్థినులు పురుషులో సమానంగా విద్యలో రాణిస్తూ మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. తల్లిదండ్రులు ఎవరుకూడా బాల్యవివాహాలను నిర్వహించొద్దన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,టీచర్లు, గ్రామస్తులు, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# జవవైవిధ్యంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉన్నది

నార్కట్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త

జీవవైవిధ్యంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉన్నదని, నిత్య జీవితంలో ఆరోగ్య సంరక్షనలో సూక్ష్మజీవుల పాత్ర వెలకట్టలేనిదని బేలూర్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ యూఎస్ఏ అధ్యాపకులు డా॥కొమ్మగాని రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.శనివారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యూమన్ ఘట్ మైక్రో బయోట, ఏ న్యూ ఫ్రాంటియర్ ఇన్ ఎండోమెట్రిసిస్ డయాగ్నోస్టిక్స్ ఆండ్ తెరప్యూటిక్స్ అనే అంశంపై ఒక రోజు సిమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గర్భకోశ సంబంధిత సమస్యల గుర్తింపు మరియు నివారణలో ఆహారంలో సూక్ష్మజీవుల వైవిధ్యం పరిమాణం పాత్రను విద్యార్థులకు వివరించారు.మానవ శరీరంలో రెండవ మెదడుగా భావించే జీర్ణాశయాలలో సూక్ష్మ జీవుల యొక్క వైవిధ్యం పరిమాణం, మానసిక ఆరోగ్యాన్ని సైతం ప్రభావితం చేస్తుందని అన్నారు.సమతుల



ఆహారానికి సరైన అర్థం సూక్ష్మ జీవులతో నిండిన సహజ ఆహారం మాత్రమే అని అన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రేమ్ సాగర్, అధ్యాపకులు మాధురి, దోమల రమేష్, జ్యోతి, ప్రశాంతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టేఫలి అనే నాుడికి నిదర్శనం సుధారాణి

నార్కట్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త



జీవితంలో అనేక ఒడిదుడుకలను ఎదుర్కొంటూ కష్టపడే తత్వం ఉన్న ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మరోమారు నిరూపించారు సుధారాణి.మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ ఆండ్ టెక్నాలజీ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగ అధిపతిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి ఆదేశాపుసారం రిజిస్ట్రార్ అలువాల రవి నియామక పత్రాలను అందజేశారు.అత్యంత పేదరికం నుండి వచ్చిన ఆమె ఎన్నో శ్రమలకు ఓర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించిన తీరు అందరికీ ఆదర్శప్రాయమని వారు అన్నారు.గతంలో మహాత్మాగాంధి యునివర్సిటీలో గతంలో హాస్టల్స్ డిప్యూటీ డైరెక్టర్‌గా, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్‌గా సేవలందించారు.తనపై నమ్మకం ఉంచి ప్రిన్సిపల్‌గా సేవలందించే అవకాశం కల్పించినందుకు ఉపకులపతి మరియు రిజిస్ట్రార్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.తమ సహచర అధ్యాపకులు అరుణప్రియ, ప్రేమ్ సాగర్, మద్దిలేటి, రేఖ తదితరులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

రామన్నపేట, మార్చి16 ప్రభాతవార్త

పెరికకుల కార్పోరేషన్ ఏర్పాటు చేసి క్యాబినేట్‌లో ఆమోదం పొందడానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శనివారం స్థానిక పాతబస్టాండ్ ఆవరణలోని నెహ్రూ విగ్రహం ఎదుట పెరిక కులస్థులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పెరికకుల అధికార ప్రతినిధి కోట సుధాకర్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా పెరికకులస్థుల అభివృద్ధిని విస్మరించాయని, ఈ కార్పోరేషన్ ఏర్పాటు మా చిరకాల కోరికని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ బోర్డు ఏర్పాటు చేయడంతో అందరిలో ఆత్మవిశ్వాసంతో పాటు ముందుకు వెళ్తామని, రాబోయే పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను



గెలిపించుకోవడానికి పెరికకులస్థులు సహాయసహకారాలను తప్పకుండా అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోదాసు సుగ్రీవులు, గోదాసు పృధ్వీరాజ్, బాల్తు నాగయ్య, ముత్తినేని మల్లేశం, ఉగ్గె రాజేష్, గోదాసు శ్రీమన్నారాయణ, కోట నరెందర్, రవి, మునీశ్వర్, బుర్రి రవీందర్, మహేష్, సతీష్, గట్కు రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఒత్తిడికి గురికాకుండా పరక్షలలో విజయం సాధించాలి-బింగి మహేశ్

నార్కట్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త



సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఆలోచనతో, పూర్తి విశ్యాసంతో పరాక్షలలో మంచి ప్రతిభ కనబరిచి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని తొండల్‌వాయి గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు బింగి మహేశ్ అన్నారు.శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు.విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి బాగా చదువుకోవాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షోత్సవాలు

నార్కట్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలోని అక్కెనపల్లి సెక్టార్ పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఐసిడిఎస్ సైపర్‌వైజర్ అంజలి తక్కువ ఖర్చులో ఎక్కువ పోషణను అందించే చిరుధాన్యాలు, ఆకుకూరల గురించి గర్భిణీలకు , బలింతలకు వివరించారు.ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించి ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకు బాలామృతం, అదనపు ఆహారాన్ని అందించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

నార్కట్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలోని పురాతన శైవ క్షేత్రం ముద్ధ శంభులింగేశ్వరుని ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని తద్వారా స్వామి వారి కపకు పాత్రులు కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.శనివారం నార్కట్‌పల్లి టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మేడబోయిన నాగరాజు యాదవ్ సతీమణి మమత పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో పూజా సామాగ్రి పెట్టుకోడానికి బీరువా మరియు సౌండ్ బాక్సులను స్వామి వారికి కానుకగా అందజేశారు.ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు, అర్చకులు వేదాశీస్సులు అందజేశారు.

## కాలమానిని ఆవిష్కరణ

నార్కట్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త



అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కాలమానిని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం శనివారం నకిరేకల్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వెంకట్ రమణ, కార్యదర్శి మజ్జిగ సునిత, ప్రాజెక్టు అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి సునీత, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

రామన్నపేట, మార్చి16 ప్రభాతవార్త



విద్యార్థులు ఏకాగ్రతతో చదివి నూరుశాతం ఫలితాలు సాధించాలని ఆసరా సంస్థ ఛైర్మన్ మేడి హరికృష్ణ సూచించారు. మండలంలోని జనంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆసరా స ంస్థ ద్వారా పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చదువుతోనే వ్యక్తికి గుర్తింపు లభిస్తుందని, పాఠశాల లోని విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు బి.యాదగిరి, ఉపాద్యాయులు కె.భాస్కరాచారి, జె.నర్సింహ, ఆర్.శంకర్, జి.వసంత, జేబున్నిసా పాల్గొన్నారు.

## కవిత అరెస్టు బాధాకరం బిఆర్ఎస్ జిల్లా నాయకులు

–చెరుకు లింగం గౌడ్



**మర్రిగూడ, మార్చి 16, ప్రభాతవార్త:-** బిజేపి కేంద్ర నాయకులు కుట్రపన్ని ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారు. ఈడి నోటీస్ ఈ నెల 19 తారీకు హాజరు కావలసింది ఉండినా గాని ముందరెస్ట్ చేశారు. బిఆర్ఎస్ నాయకుల మనోభావాలు దెబ్బతీయడానికి ఇది ఒక కుట్రగా బిజేపి నాయకులు అరెస్ట్ అవుతుంది అన్నట్టుగానే అరెస్ట్ చేయించారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు అన్నారు. అరెస్టు చేసినంత మాత్రాన బిఆర్ఎస్ పార్టీ ఏమాత్రం కంగు పడేది లేదంటూ పార్లమెంట్ ఎలక్షన్‌లో కేసిఆర్ గారిని బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలని ఇదొక బెదిరింపు హెచ్చరిక అని బిజేపి పార్టీ అనుకుంటుంది కానీ తెలంగాణ ప్రజలు పార్లమెంట్ ఎలక్షన్‌లో బిజేపికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.




## అవినీతి మయంగా మారిన సంస్థాన్ తహశీల్దార్ కార్యాలయం

### నేరుగా తహశీర్దారే డబ్బులు అడుగడంతో అవాకైన రైతులు

### లంచం ఇవ్వలేను.. పెట్రోల్ పోసుకుని వస్తా

సంస్థాన్‌నారాయణపురం, ప్రభాతవార్త : సంస్థాన్‌నారాయణపురం మండల తహశీల్దార్ కార్యాలయం లంచాలకు అడ్డాగా మారింది. ఓ వ్యక్తి ఇంటి స్థలాన్ని సర్వే చేసి ప్రైవేటు పట్టానా.. సీలింగ్ భూమా అన్న సర్వే రిపోర్టు కోసం తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లిన వ్యక్తిని ఏకంగా తహశీల్దార్ రూ.30 వేలు ఇస్తేనే పని అవుతుందని తెలుపడంతో అవాకైన ఆ వ్యక్తి తన వద్ద డబ్బులు లేవని, డబు ్బలు అడుగుతే పెట్రోల్ పోసుకుని కార్యాలయంలోనే ఆత్మహత్య చేసుకుంటానని ఆ వ్యక్తి కార్యాలయం ముందు శనివారం ఆందోళన చేశారు. మండలంలోని వావిళ్లపల్లికి చెందిన బంటు సైదులు అదే గ్రామానికి చెందిన నెలికంటి బాబు వద్ద సర్వే నెం. 432/2లో గత నాలుగేళ్ల క్రితం 250 గజాల భూమి కోనుగోలు చేశారు. ఇటీవల రిజిస్ట్రేషన్ కోసం చౌటుప్పల్‌లోని సబ్ రిజిస్ట్రార్ వద్దకు వెళ్ళగా నారాయణపురం తహశీల్దార్ కార్యాలయం నుంచి సర్వే రిపోర్టు కావాలని అడిగారు. వెంటనే ఆ భూమికి సంబంధించిన సర్వే రిపోర్టు కోసం కార్యాలయానికి వెళ్లడంతో అధికారులు సరైన సమాదానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ గత 15 రోజుల నుంచి కాలయాపన చేస్తున్నారన్నారు. సదరు తహశీల్దార్ మద్యవర్తితో రూ.30 వేల లంచం ఇస్తే రిపోర్టు ఇస్తామని చెప్పి పంపించాడు. ఇప్పటికే నీళ్ల లేక పొలం ఎండిపోయిందని, తన వద్ద పైసలు లేవని, లంచం అడిగితే పెట్రోల్ పోసుకుని చావనైనా చస్తానని కార్యాలయం ముందు ఆందోళన చేశారు. అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఉన్నతాధికారుతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పి రైతును సముదాయించి అక్కడి నుంచి తీసుకెళ్లారు.

**తహశీల్దర్ వివరణ..**

నేను ఎవ్వరిని డబ్బులు అడగలేదు. వావిళ్ళపల్లి గ్రామానికి చెందిన బంటు సైదులుకు సంబంధించిన భూమి ప్రభుత్వం, ప్రైవేటుదా అనేది రికార్డుల్లో చూడాల్సి ఉంది. నాకు సమయం లేక బయటికి వెళ్లాను, ఎవ్వరికి నేను డబ్బులు అడగలేదు.

## గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ తప్పక అప్‌డేట్ చేసుకోవాలి

**-అదనపు కలెక్టర్ రెవెన్యూ బీ.ఎల్.లత**



ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లాలో గ్యాస్ ఉన్న ప్రతి ఒక్కరు ఈకేవైసీ అప్‌డేట్ తప్పకుండా చేయించుకోవాలని అదనపు కలెక్టర్ బీ.ఎస్.లత సూచించారు. కలెక్టరేట్‌లోని గ్యాస్ డీలర్స్, సంబంధిత శాఖల అదికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. వ్యాపారస్తులు కమర్షియల్ సిలిండర్ మాత్రమే వాడాలని సూచించారు. గ్యాస్ అందించడంతో వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని, గ్యాస్ బాయ్స్‌తో ఇబ్బందులు ఎక్కడకుండా రాకుండా డీలర్లు, సంబంధిత అధికారులు చూడాలని అన్నారు. ఒక సంవత్సరానికి వినియోగారులు 12 వరకు వినియోగించుకోవచ్చునని, అలాగే హోటల్స్, వ్యాపారస్తులు, రెసిడెన్షియల్ సిలిండర్‌లు వాడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డీఎస్‌వో మోహన్‌బాబు, అసోసియేషన్ అధ్యక్షురాలు కోటేశ్వరి, వివిధ కంపెనీల గ్యాస్ డీలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె బాట పట్టిన స్టోన్ క్రషర్స్ యజమాన్యం

### మైనింగ్ అధికారుల వేధింపులకు నిరసనగా బంద్‌కు పిలుపు





ప్రభాతవార్త – బీబీనగర్ : మైనింగ్ శాఖ అధికారుల వేధింపులకు నిరసనగా తెలంగాణ స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ సమ్మెకు పిలుపునిచ్చింది. దీంతో శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా క్రషర్స్ మూతపడ్డాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ సమావేశమై ఏకగ్రీవంగా బంద్‌కు నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షులు ఎం.కమలాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కూన శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు నందారెడ్డిలు తెలిపారు. 30 ఏళ్ల నుంచి నడుపుకుంటున్న యాజమాన్యాలపై అక్రమంగా పెనాల్టీలు వేస్తున్నారని ఆరోపించారు. స్టోన్ క్రషర్ రంగంపై దాదాపు 50 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారన్నారు. సమ్మె వల్ల ఉపాది కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని మైనింగ్ శాఖ ధికారుల వేధింపులను నివారించాలని కోరారు. స్టోన్ క్రషర్ యాజమాన్యాల సమ్మెతో రవాణా రంగంతో పాటు నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ సామాగ్రి కొరత ఏర్పడుతుందని తెలిపారు. ఓఆర్‌ఆర్‌ను ఆనుకుని ఇల్లీగల్‌గా నడుస్తున్న క్రషర్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 300 మంది అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమై ఈ సమ్మె నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేరే ్చ వరకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న స్టోన్ క్రషర్స్ పూర్తిగా బందును ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రామిడి జంగారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి తదితరులున్నారు.



## సిఎంఆర్‌ను వేగవంతం చేయాలి

**-అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్**





నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి: సిఎంఆర్‌ను వేగవంతం చేసి 2023-2024లో లక్ష్యాన్ని సాధిస్తామని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాష్ట్ర పౌర సరఫారల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో సిఎంఆర్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2023-2024 వానాకాలం సిఎంఆర్ మిగిలిపోయిన 2 లోల 759 మె టన్నులను వేగవంతం చేసి ఎఫ్ సిఐ పంపించాలని కమిషనర్ ఆదేశించారు. ఇందుకుగాను ప్రతిరోజు 3000 మె.టన్నులు లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. 2022-2023 యాసంగి సిఎంఆర్ మిల్లర్ల నుండి సక్సెస్ ఫుల్ బిడ్డర్లకు ధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. 2023-2024 యాసంగి ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్‌తో పాటు, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం నాగేశ్వర రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకుంటేనే మేలు



**– సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యా ంకుమార్**

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త : సమాజంలో తోటి వ్యక్తులతో ఉన్న వివాదాలను శాంతియుతంగా రాజీమార్గంలో పరిష్కరించుకుంటే ఆనందమయ జీవితం సొంతమవుతుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులను, న్యాయవాదులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అనేక రకాల ఘర్షణలు, సివిల్ వివాదాలు, భార్యభర్తల వివాదాల విషయంలో రాజీమార్గంతో అర్ధం చేసుకొని సహకరించుకుంటే మానవ సంబంధాలు బ లోపేతమై సామాజిక జీవనం సంతోషంగా కొనసాగుతుందన్నారు. డబ్బు సంపాదన పోటీ ప్రపంచంలో విలువలకు తిలోదకాలు ఇచ్చి అనవసరమైన వివాదాలతోకేసులు పెట్టు ్కుంటూ జీవితంలో పంతాలకు, పట్టింపులకుపోయి ప్రేమ, మంచితనం కోల్పోవడం జరుగుతుందని, ఆర్థిక లావాదేవీల విషయంలో ఇరువర్గాలు సమ న్వయంతో సమస్యను జటిలంకాకుండ పరిష్కరించుకొని కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌లో 1850 క్రిమినల్ కేసులలో రాజీ కుదుర్చుకోగా వివిధ కేసుల్లో భాగంగా ఫైన్ల రూపేణా రూ.4లక్షల 95వేలు, రోడ్డు ప్రమాదాలలో నష్టపరిహారం కింద రూ.1లక్ష 95 వేలు, బ్యాంకు రుణాలలో రూ.7వేలు చెల్లింపులు జరిగి కేసులకు ముగింపు పలికినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చల్లా కృష్ణయ్య, కమతం నాగార్జున, జుట్టుకొండ సత్యనారాయణ, గొట్టె ప్రశాంత్, ఏజిపి ఉప్పల గోపాలకృష్ణమూర్తి, కుక్కడపు నర్సింహారావు, కొట్టు సురేష్ వెంకటేష్‌నాయక్, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, సుంకర ప్రదీప్తి, రమాదేవి, రామలక్ష్మారెడ్డి, న్యాయసేవాధికార సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, బ్యాంక్ అధికారులు, రెవిన్యూ, పోలీస్, ఎకై ్సజ్ అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సమర్ధవంతంగా చేపడుతాం

## కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికలు చేపట్టేందుకు ఈసీఐ ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్ బీ.ఎల్.లతతో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. ఈఎస్ఐ తేదీ 16.3.2024 మధ్యాహ్నం 3.00 గంటలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. గెజిట్ నోటిఫికేషన్ 18.4.2024న, నామినేషన్‌ల చివరి తేదీ 25.4.2024న?, నామినేషన్‌ల పరిశీలన 26.4.2024 ఉంటుందని, పోటీ అభ్యర్థులు ఉపసంహరణ తేదీ.29.4.2024?ఉంటుందని తెలిపారు పోలింగ్ నిర్వహణ తేదీ13.5.2024, అలాగే తేదీ 4.6.2024?న కౌంటింగ్ నల్గొండలో ఉంటుందని తెలిపారు. 13- నల్గొండ పరిధిలోని 89 హుజూర్‌నగర్,కోదాడ 90, సూర్యాపేట91, అలగే 14 యాదాద్రి భువనగిరి పరిధిలోని 96- తుంగతుర్తి (ఎస్సీ) ఉందని తెలిపారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో 1201 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని, అలాగే జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో పురుష ఓటర్లు 487234,మహిళ ఓటర్లు 509205, ట్రాన్స్ జెండర్స్ 54 అలాగే సర్వీస్ ఓటర్లు 470, ఎన్ఆర్ఐ ఓటర్లు మొత్తం 102 మొత్తం కలిసి 997065 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా నాలుగు నియోజకవర్గాల్లో దివ్యాంగులైన పురుషుల ఓటర్లు 9814, మహిళ ఓటర్లు 7380 మొత్తం 17195 మంది ఉన్నారని అన్నారు. జిల్లాలో ఎన్ఆర్ఐ పురుష ఓటర్లు 83 మంది, మహిళ ఓటర్లు 19 మంది 102 మంది ఉన్నారని అన్నారు. అలాగే నాలుగు నియోజకవర్గాలలో 112 రూట్స్ ఏర్పాటు, సెక్టార్ అధికారులు 123 మందిని నియమించినట్లు తెలిపారు. 1201 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు చేపట్టేందుకు బి.యులు 2691, సీ.యూ.లు 1738, వివిప్యాట్స్1849 మొదటి లివల్ ఎఫ్ఎల్‌సీ చేపట్టాలని, అదేవిధంగా 18 క్యాటరిగిలలో సిబ్బందికి శిక్షణ అందించామని తెలిపారు. అదేవిధంగా 16న మధ్యాహ్నం 3 గంటల నుండి మోడల్ కోడ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని జిల్లాలో 12 ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ 12 ,వీఎస్‌టీ 4, వీవీ4, మొత్తం 32 టీమ్‌లను ఏర్పాటు చేశామని నిర్ధేశించిన ప్రాంతాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు 6635 మంది సిబ్బందిని సిద్ధం చేశామని అట్టి వివరాల డేటా ముఖ్య ఎన్నికల అధికారి సైట్‌లో పొందు పరిచామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ఈసీఐ నిబంధనల మేరకు 85 సంవత్సరాలు పైబడిన వారిందరికి, 40 శాతం అంగవైకల్యం ఉన్న వారందరికి హోమ్ ఓటింగ్ చేపడతామని, అలాగే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఈడీసీ సర్టిఫికేట్‌తో పని చేసే చోట ఓటు హక్కు వినియోగించుకోవచన్నారు. ఇతర జిల్లాల అధికారులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గత అసెంబ్లీ న్నికల విధంగా లోక్‌సభ ఎన్నికలు కూడా పక్కా ప్రణాళికతో సమర్ధవంతంగా చేపట్టినందుకు జిల్లాకు అవార్డు అందుకున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ మావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే, డీపీఆర్‌వో రమేష్‌కుమార్, డీఈవో అశోక్, డీఈఈ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం..ధైన్యం..పచ్చగింజ పేరుతో రైతులకు కుచ్చుటోపి..





## సిండికేట్ అయిన మిల్లర్లు..రోజు రోజుకు పడిపోతున్న ధాన్యం ధరలు

## పట్టించుకోని అధికారులు..అందోళణలో రైతులు

**మిర్యాలగూడ,మార్చి 16 ప్రభాతవార్త :** అరుగాలం, అహోరాత్రులు శ్రమించి పండించిన పంటకు సరైన ధరలు రాక రైతులు అందోళణ చెందుతున్నారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో సాగర్ అయకట్టు ప్రాంతంలో సాగు నీరందించకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయంగా బోర్లు, బావులను అశ్రయించి సాగు చేసిన పంట కోతకు వచ్చే దశలో మిల్లర్లు సిండికేట్‌గా మారి ధరను రోజు రోజుకు తగ్గిస్తుండడంతో రైతులు దిక్కుతోచనిస్థితిలో కొట్టుమిట్టుడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అయా సాగు నీటి వనరుల కింద 4.16లక్షల ఎకరాల్లో సాగు చేసిన వరి పంటలో అధికశాతం సన్నరకాలు సాగు చేయడంతో వాటిని పచ్చిగా అమ్మాల్సి ఉన్నందున వరి కోత కోసిన రైతులు తమ ధాన్యాన్ని మిల్లల్లుకు తరలించే క్రమంలో పచ్చిగింజ పేరుతో రైతులను నిండాముంచుతున్నారు. సన్నరకాల్లో స్వల్ప వంగడాలైన మహేంద్రచింట్లు పూర్తిగా గింజపోసుకునేందుకు అవసరమైన సాగు నీరందించే బోర్లు, వ్యవసాయ బావుల్లో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటి అవసరమైన నీరందకపోవడంతో తాలుతో పాటు పచ్చగింజ కనబడుతుంది. దీనిని అదునుగా చూసుకున్న మిల్లర్లు సీజన్ ప్రారంభంలో రూ.2800లు పలికిన ధర ప్రస్తుతం పచ్చగింజ పేరుతో మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి రూ.2200లకే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు చేసేది లేక తమ ధాన్యాన్ని మిల్లుల వద్ద తప్పని పరిస్థితుల్లో దిగుమతి చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మిల్లర్లతో రైతు, ప్రజాసంఘ నాయకులతో పాటు సంబంధిత అధికారులు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ మిల్లర్ల వద్ద ఇప్పటి వరకు వారు చేపట్టిన చర్యలు ఏమిలేకపోవడం గమనార్హం. వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, పోలీస్, పౌరసరఫరాలశాఖల సమన్వయ సహకారంతో ప్రతి మిల్లును సందర్శించి రైతులకు గిట్టుబాటు ధర కంటే తక్కువ ధర లభించకుండా చూడాల్సిన అయాశాఖల అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం రైతుల పాలిట శాపంగా మారింది. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లో పదుల సంఖ్యలో ఉన్న రైస్‌మిల్లుల వద్ద వందలాది ట్రాక్టర్లు బారులు తీరి ఉన్నప్పటికీ మిల్లర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఉండడం పరిస్థితికి అద్దంపడుతోంది. పంట సాగు చేసిన కాలం నుండి రోజు రోజుకు భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో కొంతమంది రైతులు ఎండిన వరి పంటలను యదాథంగా వదిలేయడంతో పాటు కొంతమంది పశువులకు, గొర్రెలకు మేతగా వినియోగించుకుంటున్నారు. వీటిన్నంటిని అధిగమించి అరకొర వచ్చిన దిగుబడులను విక్రయించాలంటే మిల్లర్లు పచ్చగింజ, తేమ, తాలు తదితర సాకులతో తక్కువ ధరకు కొనుగోలు చేయడం దానికి తోడు గుమస్తా, హమాలీ రుసుముల పేరుతో రైతులను దోచుకుంటున్నట్లు పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మిల్లు వద్ద వారు స్వయంగా ఏర్పాటు చేసిన వేబ్రిడ్జి తూకాల్లో తేడాలు ఉన్నట్లు రైతులు గమనించినప్పటికీ నోరుమెదపని పరిస్థితి. తాము పండించిన పంటను అమ్ముకోవాలంటే ఎన్నో అవస్థలు పడాల్సి వస్తోందని పలువురు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అందని అరకొర ధరకు ధాన్యం విక్రయించిన రైతులకు సిసి కటింగ్ పేరుతో వెంటనే చెల్లించాల్సిన పైకం వాయిదాల రూపంలో రైతులను మిల్లుల చుట్టు తిప్పుకుంటున్నట్లు పలువురు రైతులు అరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అయాశాఖల సమన్వయంతో మిల్లుల వద్ద నిఘా ఏర్పాటు చేసి రైతులు దోపిడికి గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

### ధాన్యం బాగున్నా..కొనేదిక్కులేదు..బాబు

తాను మహేంద్ర చింట్లు వడ్లు విక్రయించేందుకు శనివారం మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని పలు మిల్లులు తిరిగాను..మహేంద్ర చింట్లు కొనుగోలు చేసేది లేదు..అందులో పచ్చగింజ ఎక్కువగా ఉంటుంది..మేం చెప్పిన రేటుకు ఇచ్చిపోవాలి..అనట్లు మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన జంగా బాబు అవేదన వ్యక్తం చేశారు. ధాన్యం మంచిగా ఉన్నప్పటికీ గత్యంతరం లేని పరిస్థితుల్లో మిల్లుల చుట్టు తిరగలేక రూ.2400లు విక్రయించాను..సాయంత్రం 4గంటల వరకు కొనుగోలు చేయడంతో తప్పని పరిస్థితుల్లో ధాన్యం దిగుమతి చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

సూర్యాపేట వార్త



# లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవిత అరెస్టు



## కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం

## శుక్రవారం రాత్రి ఒక ఆడబిడ్డ అరెస్ట్

## బిజెపి నీచ రాజకీయాన్ని ప్రజలు గమనిస్తున్నారు

## బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ మాజీశాసనభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, మార్చి 16, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా ఈడి సోదాల పేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలను బేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్ని రోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోకసభ ఎన్నికలకు ముందు అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షల కోసం కేంద్ర ప్రభుత్వం సంస్థలను దుర్వినియోగం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు. ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బిజెపి జాతీయ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కెసిఆర్ మనోధైర్యాన్ని ఇంచుక మందం కూడా కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కు గుండె కెసిఆర్‌ది అన్నారు. న్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు. కవితని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షుడు వెలుగురి వల్లపు రెడ్డి, రాజినేని వెంకటేశ్వర్‌రావు, రమావత్ దస్రు నాయక్, పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు, గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముక్కమల్ల బాలయ్య, మాధవరం జనార్ధన్‌రావు, మునగాల అంజిరెడ్డి, తోటకూరి పరమేష్, అరేకంటి రాములు, పల్స వెంకటయ్య వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ నర్సింహ్మా, సిరసనవాడ శ్రీను, గెలమోని శ్రీను, గోర్ల శ్రీనివాస్‌యాదవ్, రంగారెడ్డి, జయప్రకాష్‌నారాయణ, మహ్మద్ రైస్, సత్తార్, జానీబాబా, వడిత్యా బాలు, బాబా, గొడుగు వెంకటయ్య, శ్రీను, పల్స కాటం గౌడ్, చెల్లమల్ల విజయ్, బొడ్డుపల్లి మహేందర్, పాత్లవత్ లక్ష్మణ్, పొట్టమధు, ఎర్ర విజయ్, నాగరాజు, జమీర్, రవి, గుండాల వెంకటేష్, కడారి మల్లేష్, వెంగల్ రావు, సంజీవ, చంద్రమౌళి, హరికృష్ణ, వెంకటేష్, దీప్ల, రూప్ల, నజీర్, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# కవితను విడుదల చేయాలి

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త*




బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అప్రజాస్వామని, తక్షణమే అమెను విడుదల చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. కవిత అక్రమ అరెస్ట్ ఖండిస్తూ శనివారం బిఆర్ఎస్ అధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అయన



మాట్లాడుతూ ఈడి, సిబిఐ దాడులతో బిఆర్ఎస్ పార్టీని భయపెట్టలేవన్నారు. ఎన్ని కుట్రలు చేసినా పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్,పాలుట్ల బాబయ్య, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మాజీ ఎంపిపి తిరుపతమ్మ, తాజా మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, నాయకులు మల్లేష్‌గౌడ్, రావ ులుగౌడ్,మల్లికంటి యాదగిరి, సాధినేని శ్రీనివాస్‌రావు, ఎండి షోయబ్, ఫయాజ్, నాగరాజు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు

*మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త*

రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ మండల పరిధిలోని యాద్గార్‌పల్లి గ్రామ సమీపంలోని కోదాడ-జడ్చర్ల రోడ్డుపై రైతులు ట్రాక్టర్లు నిలిపి రాస్తారోకో చేపట్టారు. ఉదయం నుండి మిల్లుల వద్దకు ట్రాక్టర్లు భారీగా రావడంతో మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదని చెప్పడంతో రైతులు అందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం నుండి మిల్లుల వద్ద ట్రాక్టర్లు నిలిపి కొనుగోలు చేయాలని కోరినప్పటికీ ఏ మాత్రం మిల్లర్లు పట్టించుకోవడం లేదని రైతులు అవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి ధాన్యం ట్రాక్టర్లు అధికంగా వచ్చిన సమయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. గంటల తరబడి మిల్లు వద్ద ధాన్యం కొనుగోలు చేయమని రైతులు విసిగిపోయిన తర్వాత తక్కువ ధరకు రూ.2300 నుండి 2400ల వరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని, రైతుల శ్రమను దోచుకుంటున్నారని రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై ట్రాక్టర్లు అడ్డంగా పెట్టడంతో వాహనాలు



నిలిచిపోపోవడంతో సంఘటన స్థలానికి రూరల్ పోలీసులు చేరుకొని మిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని చెప్పడంతో రైతులు రాస్తారోకోను విరమించారు.

# పోషక విలువలతో కూడిన అహారపదార్థాలను తీసుకోవాలి

*త్రిపురారం, మార్చి 16 ప్రభాతవార్త*

ప్రతి రోజు తాము తీసుకునే అహారపదార్థాలలో పోషక విలువలతో కూడిన చిరుధాన్యాలను తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఫరీదాబేగం అన్నారు. శనివారం మండలంలోని బుడితండా, త్రిపురారంల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులకు పోషక విలువల ప్రాధాన్యత, రక్తహీనత నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శిశు పుట్టిన నాటి నుండి అరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని అరు నెలలు నిండి తర్వాత తల్లిపాలుతో పాటు అనుబంధ అహారాన్ని రెండేళ్ల వరకు అందించాలన్నారు. దీంతో బిడ్డ ఎదుగుదల ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శైలజ, మంగమ్మ, ఎల్లేశ్వరి, ఫర్వీన్‌బేగం, మంగమ్మ, సువర్ణ, హుస్నేని తదితరులున్నారు.



# ఎరువుల విక్రయాలపై డీలర్లకు అవగాహన

*త్రిపురారం, మార్చి 16 ప్రభాతవార్త*

రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు పురుగు మందుల విక్రయాలపై ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో అత్మ ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో దేశి కార్యక్రమం కింద నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ అరు నెలల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎరువుల డీలర్లు నిల్వాలు, విక్రయాలు తదితర అంశాలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం స్థానిక కృషి విజ్ఞానకేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ వాతావరణ మార్పులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణయ్య, శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, పల్లవి, రాములమ్మ, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగియుండాలి

## -మిర్యాలగూడ షీటీం ఎస్ఐ రువ్వ కోటేష్

*మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త*




విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ షీటీం ఎస్ఐ రువ్వ కోటేష్ అన్నారు. జిల్లా ఎస్‌పి అదేశాల మేరకు శనివారం మిర్యాలగూడ పట్టణంలోని సెయింట్‌మేరీ పాఠశాల విద్యార్థులకు ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, వాహనచట్టం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. చట్టాలపై అవగాహన పెంచుకొని భవిష్యత్‌లో చట్టవ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు బిక్షం, మారయ్య, షరీఫ్, మహిళా ఎఎస్ఐ తబితా, కానిస్టేబుల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్షలు చేపట్టాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త*



పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీంలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. రంజాన్ మాస క్యాలెండర్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్అర్ చేతులమీదుగా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు ఎంఎ సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, చిలుకూరి బాలు, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, సిద్దునాయక్, ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు చాంద్‌పాషా, సల్మాన్‌ఖాన్,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం: ఎఇ అమర్‌సింగ్‌నాయక్

*మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం టీక్యాతండా వద్ద గల 220కెవిలో మరమ్మతుల దృష్ట్యా ఈనెల 17న(అదివారం) బి.అన్నారం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మిర్యాలగూడ మండల విద్యుత్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్ తెలిపారు. అదే విధంగా మండలంలోని కొత్తగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలతో పాటు పారిశ్రామిక వినియోగం కొరకు సరఫరా అయ్యే విద్యుత్‌ను ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గటల వరకు నిలిపివేయనున్నందున వినియోగదారులు సహకరించాలన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టుపట్ల ధర్నా,రాస్తారోకో

<u>నూతనకల్,16మార్చి,(ప్రభాతవార్త):</u>

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం పట్ల మండల కేంద్రంలో శనివారం సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం సరికాదని అన్నారు.బేషరతుగా ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీసులు స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి, నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి,చూడి లింగారెడ్డి, గాడుదుల లింగరాజు, మొగుళ్ల వెంకన్న, రేసు



వెంకటేశ్వర్లు,కనకటి మహేష్,బత్తుల విద్యాసాగర్, విజయ్, తాడరిసె _దులు,కోటేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి శంభులింగేశ్వర ఆలయంలో 9వ రోజు అగ్నిగుండాలు నాగవెల్లి

<u>శాలిగౌరారం ప్రభాతవార్త:</u>

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో పూర్వ కాలంలో వెలసిన శ్రీ పార్వతీ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి నుండి తొమ్మిది రోజులు(నవరాత్రులు) అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఉత్సవాలలో భాగంగా చివరిరోజు 9వ రోజు తెల్లవారు జామున 4:30 గంటలకు నాగవెల్లి కార్యక్రమం అనంతరం అగ్నిగుండాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి అగ్ని గుండాల కార్యక్రమాన్ని తిలకించడం జరిగింది. అనంతరం శివాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదగోని కవిత రామలింగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్, ఆలయ పూజారులు వావిలాల రామలింగయ్య శర్మ, వేణునాధ శర్మ ఫణి కుమార్ శర్మ, ఉత్సవ నిర్వాహకులు గార్లపాటి సోదరులు, కళ్యాణ నిధి దాతలు, శివ



స్వాములు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బుగ్గబావిగూడెం అంగన్వాడీ కేంద్రంలో పోషణపక్షం

<u>వేములపల్లి ప్రభాతవార్త:</u>

ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ సునీత మాట్లాడుతూ.. గర్భిణీగా నమోదైన రోజు నుండి బిడ్డకి 24 నెలలు వచ్చే వరకు రోజులను 1000 డేస్ అంటారని, 1000 డేస్‌లో తీసుకోవాల్సిన పోషక ఆహారం, ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించారు. మనం తీసుకొనే రోజు వారీ ఆహారంలో సరైన పోషకాలు లేక పోవడంతో పిల్లలు స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. ప్రతి ఇంట్లో చిరుధాన్యలతో వండిన ఆహారం తప్పక తీసుకోవాలన్నారు. సజ్జలు, కొర్రలు, రాగులు, సామలు, పరిగెలు, జొన్నలు, అరికెలు, ఆకుకూరలు, మునగాకు, కర్వేపాకు, పాలకూర, తోటకూర తదితర ఆకు కూరలో ఆరోగ్యఆనికి మేలు



చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రోజా, ఏఎన్ఎం పుట్టల శైలజ, ఆశ వర్కర్ లక్ష్మి, చిన్నపిల్లలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>

మండలంలోని దాచారం గ్రామానికి చెందిన కమిండ్ల వెంకయ్య(57) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు భార్యలు ప్రమీల, సంపూర్ణ, ఇద్దరు కూతుర్లు యాదలక్ష్మి, రెండవ కూతురు పల్లవి ఉన్నారు. మృతునికి కుమారులు లేకపోవడంతో కూతురే కన్న తండ్రికి తలకొరివి పెట్టింది. రెక్కడితే కాని డొక్కాడని ఆ కుటుంబం పెళ్లి ఈడుకు వచ్చిన కూతురు ఉండగా అకస్మాత్తుగా కుటుంబ పెద్దను కోల్పోవడంతో మృతుని కుటుంబం వీదిన పడిందని, ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.



## ఎమ్మెల్యే బిఎల్ఆర్, సహాకారంతో మండల అభివృద్ధి

<u>వేములపల్లి ప్రభాతవార్త:</u>

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో మండల అభివృద్ధికి కృసి చేస్తున్నట్లు ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మాణం చేస్తున్న సిసి రోడ్ల పనులకు స్థానిక నాయకులతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంట కృష్ణయాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు కంకణాల సైదిరెడ్డి, పెరపాక సతీష్, ముత్యాల సతీష్, లింగారెడ్డి, ముత్యాల రవి, సతీష్ రెడ్డి, సుధాకర్, దైద గిరి, మాతంగి చంటి తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

<u>నూతనకల్,16మార్చి,(ప్రభాతవార్త):</u>



మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికుల నాలుగు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామంలో గల ప్లాంట్ వద్ద తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మిషన్ భగీరథ ఏఈకి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మిషన్ భగీరథ వర్కర్లను పట్టించుకోలేదని,నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని,జివో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి,కూనూరు ఉప్పలయ్య, అనంతుల చంద్రయ య్య,రామకృషరాజు స్నేహితులు రాము,శ్రీకాంత్, ఉప్ప లయ్య,మహేష్,లి ంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖి చేసిన అధికారులు

<u>మోతె,16మార్చి,(ప్రభాతవార్త):</u>



ఈ నెల 18 నుండి పదవ తరగతి పరీక్షలు జరుగనుండగా, మోతే ,మామిళ్ల గూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అధికారులు శనివారం తనిఖి చేశారు. అనంతరం తహసీల్దార్ సంఘమిత్ర,ఎంపిడివో హరిసింగ్‌లు మాట్లాడుతూ మామిళ్లగూడెం సెంటర్‌లో 83మంది విద్యార్థులు ,మోతె పరీక్షా కేంద్రంలో 108 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని,ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మంచినీటి సౌకర్యం,మరుగుదొడ్లు,ఫర్నిచర్,ఫ్యాన్‌లు, ప్రతి గదికి వెంటిలేషన్,సిసి కెమెరాల ఏర్పాటు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు.బాలికలను చెక్ చేయడానికి మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని,గంట ముందు ప్రతి ఇన్విజిలేటర్ సెంటర్‌కి రావాలని అన్నారు.మొబైల్ ఫోన్‌లను పరీక్ష సెంటర్‌లోకి అనుమతించేది లేదని అధికారులు సెంటర్ చీఫ్‌లకు తెలియజేశారు.ఈ తనిఖీలో మండల విద్యాధికారి గోపాల్‌రావుతోపాటు మామిళ్లగూడెం సెంటర్ చీఫ్ శ్రీనివాస్,మోతె సెంటర్ చీఫ్ సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>



రాజాపేట మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రం-2 పక్క భవన నిర్మాణానికి నిధులు మంజూరి కావడంతో శనివారం ఎస్సీ హాస్టల్ ఎదురుగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ రాజాపేట మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షులు ఐరేని నవీనన కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు అంకతి బాలయ్య, ఆడెపు శ్రీశైలం, నెమలి కేదారి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తోడుదొంగలు

తుర్కపల్లి ప్రభాతవార్త:
బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తోడుదొంగల నాటకాలు ఆడుతున్నాయని ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధనవత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక కవిత అరెస్టును సాకుగా చూపించి ఇటు బీఆర్ఎస్, అటు బీజేపీ ఎంపీ ఎలక్షన్‌లో ఉనికి కాపాడుకోవడానికి దొంగ నాటకాలు ఆడుతున్నాయనీ, వీళ్ళు ఎన్ని దొంగ నాటకాలు ఆడిన తెలంగాణ ప్రజలు జరగబోయే ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని తెలిపారు. కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ అధికారానికి అడ్డం పెట్టుకొని వందల కోట్లు దోచుకుంది. దేశంలోనే అతిపెద్ద స్కాం అయినా ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో వందల కోట్లు దోచుకుని కేసులో అరెస్ట్ తెలంగాణ ప్రజలకు చీడపురుగుల అయిందని, ప్రజలు వీళ్లకు నమ్మి ఓట్లు వేసి అధికారం ఇస్తే అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేల కోట్లు దోచుకున్నారని, కూతురే వందల కోట్లు దోచితే, తండ్రి కొడుకులు ఎన్ని వేల కోట్లు దోచుకున్నారో తెలంగాణ సమాజం ఆలోచన చేయాలన్నారు. భాస్కర్ నాయక్, డిసిసి ఎక్జిక్యూటివ్ వెంకటేశ్, బిచ్చు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ వినోద్ నాయక్, బూత్ ఎనరోలర్ విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు బహుకరణ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నెమిల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం గ్రామ మాజీ వార్డు మెంబర్ మార్కశివ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గ్రామ యువకులు అనిల్, మనీ, జ్ఞానేందర్, రమేష్, రాజు, భాస్కర్, శ్రవణ్ పాల్గొన్నారు. అనంతరంపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి హాల్ టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## తిరుమలగిరిలో రాస్తారోకో

తిరుమలగిరి, మార్చి 16, ప్రభాతవార్త:-
సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండల కేంద్రం తెలంగాణ చౌరస్తా వద్ద కవితను అరెస్టును నిరసిస్తూ తిరుమలగిరి బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. స్థానిక తిరుమలగిరి చౌరస్తా వద్దకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివచ్చి రాస్తారోకో చేపట్టారు. ప్రధాన మంత్రి మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను నిరసిస్తూ బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చీకటి ఒప్పందం వల్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అక్రమ అరెస్టుగా నిరసిస్తూ రాస్తాగో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు వారిపై అభాండాలు వేసి జైలుకు పంపడం సరైన పద్ధతి కాదు అని రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, ఎంపీపీ స్నేహలత, మాజీ మార్కెట్ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతి, సతీష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి సోమప్పలో అద్భుత దృశ్యం ఆవిష్కరణ

నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త
పురాతన చరిత్ర కలిగిన మహిమాన్విత పుణ్యక్షేత్రం నేరేడుచర్ల మండలంలోని సోమప్ప సోమేశ్వర దేవాలయంలో ఈనెల 17 నుండి 20 వరకు అద్భుత ఆవిష్కరణ చోటు చేసుకోనుంది. ఉదయం 7గంటలకు సోమప్ప సోమేశ్వర దేవాలయంలోని భృగుమాలికేశ్వరుడిపై నేరుగా సూర్యకిరణాలు తాకే అద్భుత దృశ్యం చోటు చేసుకోనుందని ఆలయకమిటి ఛైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రిలు శనివారం తెలిపారు. ఆ సమయంలో భృగుమా లికేశ్వరుని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. దర్శనం కోసం భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు పశువులకు వేయించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో 219 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 15వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను వేస్తున్నట్లు ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్స్ రాఘవేందర్, శంషుద్దీన్, పెండెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో బీర్ల మంజూరు చేసిన సీసీ రోడ్లు పనులు ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి డిఎంఎఫ్‌టి నిధులు రూ.15లక్షల సిసి రోడ్లు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల ఐలయ్య మంజూరు చేసిన సీసీ రోడ్ల పనులు శనివారం ప్రారంభించారు. ఎంఎల్ఏ బీర్లకి రఘునాథపురం గ్రామ శాఖ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ బల్ల యాదేశ్, యూత్ కాంగ్రెస్ నాయకులు దొంకెన భాస్కర్, బల్ల మురళి, సంపత్ ప్రశాంత్, మధు, లాలయ్య, చిన్న పోశయ్య, గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

## రాష్ట్రస్థాయి గ్రేస్ బాల్ క్రికెట్ కప్ విజేతకు బహుమతులు అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో గొంగిడి మహేందర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన గొంగిడి సునీత మహేందర్ ఎడ్డి రాష్ట్రస్థాయి గ్రేస్ బాల్ క్రికెట్ కప్ ఫైనల్‌లో గజ్వేల్ లెవెల్ స్టార్ జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన జట్టుకు శనివారం మహేందర్ రెడ్డి యువసేన అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్ రూ.లక్ష నగదుతోపాటు ట్రోఫీని అందజేశారు. రన్నర్ అఫ్‌గా శ్రీనివాస్ పూర్ గ్రామ జట్టు గెల్పొందడంతో ఆ జట్టుకు రెండవ బహుమతి రూ.50వేలు, ట్రోఫిని అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రాజుగా, మాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా సురేష్, బెస్ట్ బౌలర్‌గా రమేష్ ట్రోఫీని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య రవీందర్ నాయక్, ఆర్గనైజర్ బాబు, మల్లేష్, జహంగీర్, రవి, వినోద్, నవీన్, గణేష్, ఎర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి బస్సును పున: ప్రారంభించాలని డిపో మేనేజర్‌కు వినతి పత్రం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి గతంలో భువనగిరి టు మాదాపూర్ వెళ్లే బస్సులు పల్లె పహాడ్ గ్రామానికి వచ్చి వెళ్లేవని, అట్టి బస్సులను పున: ప్రారంభించాలని గ్రామస్తులు డిపో మేనేజర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మోహన్‌బాబు నాయక్ మాట్లాడుతూ.. బస్సును గ్రామానికి యధావిధిగా నడుపుతామని డిపో మేనేజర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అందుకు సహకరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్ల బండి సుగ్రీవ చారి, బాలకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నార

## ఎమ్మెల్సీ కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి ప్రభాతవార్త:
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పీ వైస్ ఛైర్మన్ ధనావత్ బిక్కు నాయక్‌లు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీజేపీ పార్టీ, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాగర్ల పరమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు బద్దు నాయక్, గుగులోతు భాస్కర్ నాయక్, లచ్చి రామ్ నాయక్, బానోతు భాస్కర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించి లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త*



రానున్న పార్లమెంట్ ఎన్నికలో బిజెపిని ఓడించి లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, పార్టీ మాజీ శాసనసభపక్ష నాయకులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం ఆయన హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని ఈ ఎన్నికలుదేశంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించబోయే ఎన్నికలన్నారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తే మన సెక్యులర్ దేశంలో సెక్యులరిజం ఉండదన్నారు. పేద వర్గాలకు కష్టాలు, కార్పోరేట్ శక్తులకు లాభాలు తెచ్చే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయన్నారు. దేశంలో సంపద మొత్తం కాంట్రాక్టర్లకు, పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించడానికి అందరు నడుంకట్టాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నా, రాజ్యాంగాన్ని నిలబెట్టుకోవాలన్నా బిజెపిని తరిమికొట్టకతప్పదన్నారు. ఇప్పటికే రాష్ట్రాల హక్కులను హరింపజేస్తూ రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్నారని దుయ్యబట్టారు. బిజెపి పాలనలేని రాష్ట్రాలలో గవర్నర్ల ద్వారా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల పాలనకు అడ్డుపడుతున్నారని, ఒకే భాష, ఒకే దేశం, ఒకే మతం ఉండాలన్నట్లుగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, దుగ్గి బ్రహ్మం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చిన్నం వీరమల్లు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

## ధర్నా, రాస్తారోకో చేసి మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌కు నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఇందిరాచౌక్ వద్ద మోడీ దిష్టిబొమ్మకు శవ యాత్ర చేసి అనంతరం దహనం చేసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్‌స్కామ్ కేసులో అక్రమంగా కవితను అరెస్ట్ చేశారని విమర్శించారు. ఏడి అధికారులు అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ నినాదాలు చేశారు. కవితను అరెస్ట్ చేయమని సుప్రీంకోర్టుకు తెలిపి అక్రమంగా అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు లెక్కచేయని అధికారుల వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా మోడీ డౌన్ డౌన్..కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి ....కవితక్కను విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ జక్కుల వీరయ్య, మఠంపల్లి జడ్‌పిటిసి జగన్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు వేములూరి రంగాచారి, కోలాహలం కృష్ణంరాజు, మన్నెం శ్రీనివాసరెడ్డి, నగేష్ రాథోడ్, బెల్లంకొండ అమర్‌గౌడ్, చెవుల కవిత, కడియం వెంకట్‌రెడ్డి, ములకలపల్లి రాంబాబు, కొరివి వీరయ్య, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి బాలుడు మృతి

*హుజూర్‌నగర్‌టౌంమార్చి 16 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో ఇందిరా హాస్పటల్ వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సిద్దార్థ (5 సంవత్సరాలు)బాలుడు మృతి చెందాడని బాలుని తల్లి శిరీష ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపింది. తల్లి శిరీష తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం వాంతులు, విరోచనాలు అవుతుండగా హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరా పిల్లల హాస్పటల్‌కి తీసుకు రావడం జరిగిందని తెలిపింది. డాక్టర్‌గారు వస్తారు ఆగండి అంటూ ముందుగా సిబ్బంది ట్రీట్‌మెంట్ అందించారని, డాక్టర్ నిర్లక్ష్యంగా ఉండటంతో తన కుమారుడు చనిపోయాడంటూ తల్లి శిరీష కన్నీటి పర్యంతమై వెల్లడించారు. తన బాబు ఊపిరాడక ఇబ్బంది పడుతూ చనిపోయే సమయంలోనే అంబులెన్స్‌లో ఎక్కించారని తెలిపింది. తన బాబు ఉదయం ఒక ఇడ్లీ తిన్నాడని, టీ కూడా తాగడం జరిగిందని తెలుపుతూ వైద్యం వికటించడం వల్లనే బాబు మరణించాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఆరోగ్యం కోలుకుంటున్న నాకొడుకుకి తెలిసీ తెలియని వైద్యం చేసి ప్రాణాలు తీశారని బావురమంది. తన బాబు చనిపోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని శిరీష డిమాండ్ చేశారు.

# చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

*నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త*



చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్‌వాడీ టీచర్ బి.శాంతి అన్నారు. శనివారం నేరేడుచర్ల మండలం మూసిఒడ్డుతండా, జగనతండాలలోనిఅంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పలు సూచనలు ఇచ్చారు. చిరుధాన్యాలతోపాటు పాలు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, వేరు వేరుగా తీసుకోవాలన్నారు. గృహాల ఆవరణలో ఆకుకూరలు, పండ్ల మొక్కలు పెంచాలన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, భర్తలకు వంటల పోటీలు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి, వసంత, రమ్య, గాయత్రి, ఆశా కార్యకర్త జ్యోతి, అంగన్వాడి హెల్పర్ చంప్లి తదితరులుపాల్గొన్నారు.

# కవిత అరెస్ట్ అప్రజాస్వామికం

*నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త*

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికం అని నేరేడుచర్ల మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు అన్నారు. శనివారం ఆయన నేరేడుచర్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కవిత అరెస్ట్‌ను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, మండల ఉపాధ్యక్షులు సుదర్శన్, ఎస్‌టి సెల్ అధ్యక్షులు శంకర్‌నాయక్, మైనార్టీ సెల్‌అధ్యక్షులు ఖాజామోయినుద్దీన్, సీనియర్ నాయకులు శ్రీను, బాలు పాల్గొన్నారు.






# పట్టణ అభివృద్ధే లక్ష్యం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలు అన్నారు. 7వ వార్డ్‌లో నీటి సమస్యను తీర్చేందుకు నూతనంగా బోరు మంజూరు చేసి బోరు పనులు ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి ఉన్న పట్టణంలోని అన్ని ప్రాంతాలలో నూతనంగా బోర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో వేముల వరలక్ష్మి, నాగరాజు, వేముల వెంకన్న, పులిచింతల వెంకటరెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు మార్చి 16 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలోశనివారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవములు, అభిషేకములు, శ్రీవిష్ణు సహస్రనామపారాయణములు, సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గుట్టవద్ద నూతన కోర్టు నిర్మాణంతోపాటు న్యాయవాదుల నివాస సముదాయం కోసం 2ఎకరాల 30 కుంటల స్థలం కేటాయించినందుకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీని అమలుచేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి న్యాయవాదుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్య క్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, ఉప్పల గోపాల కృష్ణమూర్తి, అంబటి శ్రీనివాసరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, చల్లా కృష్ణయ్య, చెనగాని యాదగిరి, నవీన్, రాఘవరావు, కుక్కడపు సైదులు, కొట్టు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

## ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, మార్చి 16 ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేశ ప్రజలందరికి హక్కులు రిజర్వేషన్ కల్పించిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ. 1కోటి వ్యయంతో తలపెట్టిన అంబేద్కర్ నూతన భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మండల డీజేఎఫ్ జర్నలిస్టులు డాక్టర్ బీఆర్ అంబేద ్కర్ పటాన్ని ఎమ్మెల్యేకు అందించారు. దేశంలోని ప్రజలంతా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన హక్కులు రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకుని యువత ఉచిత విద్యను స్వీకరించి ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని కోరారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యకు ప్రాముఖ్యత ఇచి ్చనప్పుడే జీవితంలో



స్థిరపడుతారని విజయం సాధిస్తారని అన్నారు. రానున్న రోజుల్లో కోణం ప్రక ్కన రెండు నూతన గదులు ఏర్పాటు, చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని రాజకీయాలతీతంగా అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ ప్రభాకర్, ఏఈ కృష్ణమూర్తి, తహసీల్దార్ చామల రమణారెడ్డి, ఎంపీడీవో బీమ్‌సింగ్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఒరుగంటి సత్యనారాయణ, తిరుమల ప్రగడ కిషన్‌రావు, మడ్డి కృష్ణమూర్తి, పెండెం రామ్మూర్తి, ప్రవీణ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు రాంబాబు, అజయ్‌కుమార్, గంగరాజు యాదవ్, గుండగాని మహేందర్‌గౌడ్, ఆకారరపు ముత్తులింగం, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

కొండమల్లేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:

చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలల్లో ఈ నెల 9వ తేదీ నుండి 15 రోజుల వరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు పోషణపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధా అన్నారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని తల్లులు గర్భిణీలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నామని ఆకు కూరలు కాయగూరలు పండ్లు పచ్చి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. దీని ద్వారా గర్భిణీలు బాలింతలు ఏ రకమైన పౌష్టికాహారం తీసుకోవాలనే విషయాలపై అవగాహన కలి ్పస్తున్నామని తెలిపారు. తల్లులకు చిరు ధాన్యాల గురించి వాటిలో ఉండే పోషక విలువలు గురించి అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన విధానాన్ని సెంటర్లలో ఉండే బొమ్మలు వాటితో పిల్లలకు ఏలా నేర్పిస్తామని తల్లులకు తెలియపర్చి పెరుగుదల చాట్స్ పిల్లల నైపుణాయలు ఎలా ఉన్నాయి అని తెలిపే కార్డులు వాటి గురించి పిల్లలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఎదగటానికి కడుపులో ఉన్నప్పటి నుండి వారి అభివృద్ధికి పునాదులు వేయడంలో



అంగన్‌వాడీ సెంటర్ల కృషి మాటల్లో చెప్పలేనిది అన్నారు. ప్రతి తల్లి ఆరోగ్య విద్యపై అవగాహన కలిగి వారు ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తే మన సమాజం ఆరోగ్య విద్యపై అవగాహన కలిగి వారు ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తే మన సమాజం ఆరోగ్యంగా ఆర్థికంగా సామాజికంగా, నైతికంగా అభివృద్ధిలో ఉంటామని ఏ తల్లి పిల్లల పెంపకంలో ఆడ, మగ తేడా చూపించవద్దు అన్నారు.

# గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ ప్రజల నీటి దాహార్తిని తీర్చిన ఎంపీపీ దూదిపాల

కొండమల్లేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:

ఒకే రోజు మూడు మోటార్లను ప్రారంభించి కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యే బాలునాయక్ సూచనల మేరకు వేసవి కాలం దృష్ట్యా గుమడవెల్లి గ్రామపంచాయతీలో బోర్ ప్రెస్సి ంగ్ చేపించి నూతనంగా మూడు మోటార్లను బిగించి వాటిని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర ్భంగా మాట్లాడుతూ గ్రామాలల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, ఎంపీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీటీసీ ఈశ్లావత్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, బచ్చునబోయిన శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూడవత్ మంగ్యానాయక్, బూడిద మల్లేష్, ఏరుకొండ రాము, యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్,



అంజి, విజయ్, కోటి, బొడ్డుపల్లి రామకృష్ణ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

శాలిగౌరారం ప్రభాతవార్త:

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన మేడి అంజమ్మకు మంజూరైనా సిఎంరిలీఫ్ ఫండ్ చెక్కును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఎమ్మెల్యే మందుల సామేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నాడని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అత్యధికంగా సీట్లు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, నాయకులు మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్, బెల్లి వీరభద్రం, భూపతి వెంకన్న, దేవరకొండ జయరాజ్, దేవరకొండ శంకర్, రాపర్తి వెంకటేష్, మేడి నాగరాజు, వేముల గోపి తదితరులు పాల్గొన్నారు.






# తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

తుంగతుర్తి, మార్చి 16 ప్రభాతవార్త:



తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డి. శ్రీనునాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శనివారం హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా శాలువాతో సత్కరించి, మెమోంటోను అందజేశారు. తెలిపిన వారిలో ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు జయపాల్‌నాయక్, అజ్మీర నారాయణ, కిట్టునాయక్, లాలు నాయక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను బేషరతుగా విడుదల చేయాలి

తుంగతుర్తి, మార్చి 16 ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ కవితను బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు లబ్ధి పొందాలన అక్రమంగా అరెస్టు చేశారని, తెలంగాణ కోసం ఉద్యమాలు, పోరాటాలు చేసిన వాళ్ళమని అక్రమ అరెస్టులతో భయపడేది లేదన్నారు. అక్రమ అరెస్టును మండల పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, బర్ల సోమన్న, గోపగాని వెంకన ్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

పెద్దవూర, మార్చి 16 ప్రభాతవార్త:

మండలంలో ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈవో బాలునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో మొత్తం 718మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నలుగురు చీఫ్ సూపరింటెండెంట్‌లు, నలుగురు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్ల నియామకం చేయడం జరగిందని తెలిపారు. విద్యార్థులు 30నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మండల విద్యాధికారి తెలిపారు.



## ఘనంగా పొట్టి శ్రీరాములు 123వ జయంతి

మునగాల (ప్రభాతవార్త):



వాసవి క్లబ్ మునగాల వారి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం స్థానిక మునగాలలో రచ్చబండ దగ్గర, ఎంపీడీ కార్యాలయంలో ఉన్న పోటీ శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఆమరణ నిరాహారదీక్ష వారి త్యాగం మరువులేనిదని ఆర్యవైశ్య పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి, వాసవి క్లబ్ మండల అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, ఆర్యవైశ్య పెద్దలు పీవీడీ ప్రసాద్, చిల్లంచర్ల ప్రభాకర్, కుక్కడపు పిచ్చయ్య, చిల్లంచర్ల శ్రీనివాస్, కందిబండ మంగేష్, కందిబండ శ్రీనివాస్, చక్క కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో సిసి రోడ్లు పనులు ప్రారంభం

చౌటుప్పల్, మార్చి 16 (ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 16,17,18వ వార్డుల్లో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంచెల వారిగా మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, కాలనీ వాసులు ఆవుల ఏసు, హన్మబాయి, చింతల సాయిలు, ఎజాస్, చిలువేరు శ్రీశైలం, రాకేష్‌రెడ్డి, కరీం తదితరులున్నారు.

## రాజీమార్గం రాజ్యమార్గం

చౌటుప్పల్, మార్చి 16 (ప్రభాతవార్త



కేసుల సర్వత పరిష్కారం కోసం లోక్ అదాలత్ ఎంతగానో దోహద పడుతుందని చౌటుప్పల్ కోర్టు న్యాయమూర్తి వైష్ణవి మహంతి అన్నారు. చౌటుప్పల్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసులను పరిష్కరించకోవడం త్వరిత గతిన న్యాయాన్ని పొందడం ప్రజల యొక్క హక్కు అన్నారు. కేసుల పరిష్కారంలో చౌటుప్పల్ కోర్టు మొదటి స్థానంలో నిలువడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, తాడూరి పరమేష్, రమేష్, ఊడుగు శ్రీనివాస్, నర్రి స్వామి, భిక్షపతి, రవీందర్, ఖయ్యూం తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

గరిడేపల్లి,మార్చి 16 ప్రభాతవార్త :



మండల పరిధిలోని మర్రికుంట గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. గరిడేపల్లి మండలం మర్రికుంట సమీపంలో మోటర్‌సైకిల్‌పై వెళ్తున్న దరావతు నవీన్(22)ను ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. మఠంపల్లి మండలం బిల్‌నాయక్ తండా గ్రామానికి చెందిన నవీన్ సూర్యాపేట పరిసర ప్రాంతంలో కోళ్లఫారంలో పనిచేస్తున్నాడు. ఈక్రమంలో నవీన్ తన మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో నవీన్ అక్కడికక్కడే చనిపోయాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు తెలిపారు.

## మా ఇంటిని పూర్తిగా కూల్చివేయాలని ప్రయత్నించడం అప్రజాస్వామీకం

-సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి

అనంతగిరి (ప్రభాతవార్త):



మా ఇంటిని పూర్తిగా కూల్చివేయాలని ప్రయత్నించడం అప్రజాస్వామీకం అని అనంతగిరి మండలం శాంతినగర్ సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో కృష్ణారెడ్డి నివాసాన్ని తహసిల్దార్ పూర్తిగా కూల్చి వేయడానికి ప్రయత్నం చేశారని ఆరోపించారు. దీంతో ఆయన వర్గీయులు ఇంటి మంఉదు ఆందోళన చేశారు. శాంతి నగర్ గ్రామం గుండా 365ఏ జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా కృష్ణారెడ్డి ఇంటికి కొంత భాగం అధికారులు మార్క్ చేశారు. అంతవరకు ఇంటిని కూలగొట్టి రహదారికి ఇస్తానని కృష్ణారెడ్డి తెలిపారు. కాగా తహసిల్దార్ పూర్తిగా ఇంటిని జెసిబితో పెకిలించడంతో ఇల్లు మొత్తం కదిలింది. దీంతో కృష్ణారెడ్డి, వర్గీయులు ఆందోళన వ్యక్తం చేశారు. తహసిల్దార్ కావాలని అధికార పార్టీకి కొమ్ము కాస్తూ మాపై కక్ష సాధింపుగా ఇంటిని కూల్చివేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ కోసం ఎంతవరకు మార్క్ పెట్టుకుంటే అంతవరకు కూల్చాతనని తెలిపారు. దానికోసం గత వారం రోజులుగా రూ.2లక్షలతో స్వయంగా మార్కు వరకు ఇంటిని కట్ చేయిస్తున్నని తెలిపారు. అయినప్పటికీ తహసిల్దార్ అవేమీ పట్టనట్లుగా శనివారం ఉదయం ఏనేరుగా మా ఇంటి వద్దకు వచ్చి నీకు రోడ్డు విస్తరణలో భాగంగా ఇంటికి మొత్తానికి డబ్బులు వచ్చాయి కాబట్టి, ఆర్ఓడబ్ల్యు పెట్టిన మార్కుతో పాటు మొత్తం ఇంటిని కూల్చుతానని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సార్.. ప్రభుత్వ నిబంధన ప్రకారం మార్కింగ్ కూల్చండి, అలా కాకుండా మొత్తం కూలిస్తే ఎలా అని, సొంతంగా కట్టుకున్న ఇల్లు నిబంధన ప్రకారం పోయిన.. కొద్దిగైనా మిగులుతుందని ఆశ ఉంటుంది కదా.. అలా కాకుండా మొత్తం కూలిస్తే ఎలా అని ఎమ్మార్వోని అడిగితే ఏం సమాధానం చెప్పటం లేదన్నారు. ఒక కమ్యూనిస్టు నాయకుడిపై, మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలపై కొన్ని సందర్భాలలో ప్రభుత్వ అధికారులను ప్రశ్నించానని, వ్యక్తిగత కక్షలు దృష్టిలో పెట్టుకుని, అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల నుండి వచ్చిన ఒత్తిడి కారణంగా ఈ విధంగా అదికారులు వ్యవహరిస్తున్నారని, కక్ష సాధింపుకు పాల్పడుతున్న తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఓడబ్ల్యు పరిధిలో గ్రామంలో ఇంకా రహదారి వెంట ఇండ్లు కుల్చాల్సి ఉన్నప్పటికీ, వాటన్నిటిని వదిలేసి అధికారం యంత్రంగాం మొత్తం కేవలం నా ఒక ఇంటి వద్దనే ఉండి మరి కూల్చివేపియడం దారణం అన్నారు.. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటిని కూల్చేందుకు ఎప్పుడు సహకరిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

### -ఎమ్మార్వో రవికుమార్ వివరణ

రోడ్డు పనుల విస్తరణలను భాగంగా.. ప్రభుత్వ నిబంధన ప్రకారం, పై అధికారులు నాకు ఇచ్చిన గైడెన్స్ ప్రకారం ఇంటిని కూల్చడానికి వెళ్ళాము. సదరు కృష్ణారెడ్డి కావాలని నాపై ఆరోపణలు చేస్తున్నారు. మార్క్ వరకు కూల్చుకునేందుకు చాలా సమయం ఇచ్చాం. అయినప్పటికీ ఇంతవరకు కూల్చలేదు. మళ్ళీ ఇప్పుడు మార్కు వరకు కూల్చేందుకు వెళితే వాదన వేసుకుంటున్నారని తెలిపారు. ఆయనపై నాకు ఎటువంటి వ్యక్తిగత కక్ష లేదన్నారు.

# కట్టంగూర్-నల్లగొండ రోడ్డుకు మహర్దశ

### తీరనున్న వాహనదారుల అవస్థలు

కట్టంగూర్,మార్చి 16,(ప్రభాతవార్త



కట్టంగూర్ మండలకేంద్రం నుంచి నల్లగొండ జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారికి మరమ్మత్తులు పూర్తయ్యాయి. గతంలో ఈ రోడ్డు గుంతలమయమై పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ప్రయాణించడానికే వాహన దారులు వామో నల్లగొండ రోడ్డు అంటూ అవస్థలు పడేవారు. ఈ రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనాదారులు, ఆటోలు, బస్సులు,కార్లు ప్రయాణించాలంటేనే ఎంతో ఇబ్బందికరంగా ఉండేది. గతంలో బొల్లేపల్లి నుంచి పానగల్ వరకు ఈ రోడ్డు ఎంతో దయనీయంగా ఉండి నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటుండేవి. గత మూడు మాసాల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ హయాంలో ఎట్టకేలకు రోడ్డుకు మరమ్మత్తులు పూర్తి చేశారు. జిల్లాకు చెందిన నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రోడ్ల భవనాలశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కట్టంగూర్-నల్లగొండ రోడ్డుకు మోక్షం లభించి గుంతలను పూడ్చివేసి రోడ్డుపై డాంబర్ వేశారు. దీంతో జిల్లా కేంద్రానికి కట్టంగూర్ మీదుగా వెళ్లే ప్రయాణికులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### మంత్రి కోమటిరెడ్డికి అభినందనలు :
### అయితగోని సైదులుగౌడ్



కట్టంగూర్ మండలకేంద్రం నుంచి నల్లగొండ జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి పూర్తిగా పాడై ప్రయాణం చేయాలంటేనే ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని మండలకేంద్రానికి చెందిన అయితగోని సైదులుగౌడ్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి రోడ్డును పూర్తి చేయించి రోడ్డ మరమ్మతులకు నిధులను మంజూరు చేసి పూర్తి చేసి రోడ్ల భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

### ఎమ్మెల్యే వీరేశం చొరవకు కృతజ్ఞతలు : యర్రల శశి



నిత్యం ప్రమాదాలబారిన పడుతూ అస్తవ్యస్థంగా ఉన్న కట్టంగూర్-నల్లగొండ రోడ్డును పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించేందుకు చొరవ చూపిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి మండలకేంద్రానికి చెందిన యర్రల శశి కృతజ్ఞతలు తెలిపారు. ఈరోడ్డులో ప్రయాణించే వాహనదారుల సమస్యలను ఎమ్మెల్యే వీరేశం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మరమ్మత్తులు చేయడంలో ఎంతో చొరవచూపారన్నారు.

# పోషణ పక్షంలో అందరూ భాగస్వాములు కావాలి

హాలియా, (ప్రభాతవార్త. మార్చి 16:

ఈనెల 23వ తేదీ వరకు నిర్వహించే పోషణ పక్షంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శనివారం ఐసీడీఎస్ పరిధిలోని హాలియా'1, హాలియా 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశం నిర్వహించారు. పోషన్ బి పడాయి బి గిరిజన సంప్రదాయ ప్రాంతీయ స్థానిక ఆహార పద్ధతులు గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు అహార అచరణలు వాటి లక్ష్యసాధనకు ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా నీటిని వృధా చేయకుండా నీటిని సంరక్షించుకోవాలి, సురక్షితమైన నీటిని అందేలా చూడాలి,ఇ ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని రక్తహీనత లేకుండా పండ్లు, ఆకుకూరలు, కూరగాయాలు చిరుధాన్యాలను ఉపయోగించేలా చూడాలన్నారు. అనంతరం మహిళలచే ప్రతిజ్ఞ నిర్వహించి హ్యాండ్ వాష్ గురించి తెలియజేసి విధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు నర్మద, కల్పన, విజయ, మహిళలు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# గోవర్ధనగిరిధారి అలంకారంలో దర్శనమిచ్చిన యాదగిరీషుడు

## ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వెంచేసిన స్వయంభు శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 11వ తేదీ నుంచి వార్షిక బ్రహ్మోత్స వాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం శ్రీస్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అవతారంలో ఉన్న శ్రీస్వామి వారిని వేలాదిమంది భక్తజనం దర్శించుకున్నారు. అర్చకస్వాములు నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారిని గోవర్ధనగిరిధారిగా అలంకరించి అత్యంత వైభవంగా ఆలయ తిరుమాఢ వీధులలో ఊరేగించారు. సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారిని సింహవాహన సేవలో అలంకరించి ఆలయ మాఢవీధులలో ఆలయ ప్రధానర్చ కులు, ఉపప్రధానార్చకులు, అర్చక బృందం, పారాయణీకులు, అత్యంత వైభవంగా ఊరేగించారు. ఈ వేడుకలలో ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా పలువురు కళాకారులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ వేడుకలలో హైకోర్టు జనరల్ న్యాయవాది ఎ.సుదర్శన్‌రెడ్డి కార్యనిర్వహణాధికారి ఎమ్.రామకృష్ణారావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణా ధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

# కోడలా .. యమకింకరురాలా ..



కర్కషంగా మారిన కోడలు

ఆస్తిపై అక్కస్సుతో అత్తనే కడతేర్చిన వైనం

విచరక్షణారహితంగా కర్రలతో దాడి

ఎం.తుర్కపల్లిలో చోటుచేసుకున్న ఘటన







**వలిగొండ, ప్రభాతవార్త :** రోజు రోజుకు మానవ విలువలు మంట కలిసిపోతున్నాయనడానికి ఇదొక చేదు ఉదాహరణ ...! ఆస్తిపై మక్కువతో తల్లితో సమానమైన అత్తను ఓ కోడలు కడతేర్చింది ...! 80 యేండ్ల వృదుర్ధాలు అని కూడా చూడకుండా కొడుకులతో కలిసి విచక్షణారహితంగా దాడి చేసింది ...! కాటికి కరువై కాటికి దగ్గరవుతున్న ఓ వృద్ధురాలిపై కర్రలతో దాడి చేసి మానవత్వాన్ని మంట కలిపే తరహాలో ఓ కోడలు వ్యవహరించిన సంఘటన వలిగొండ మండలంలోని యం.తుర్కపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. బద్ధం యాదమ్మ (85) అనే వృద్ధురాలికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. తనకు ఉన్న ఆస్తిని (భూమిని) ఇద్దరు కొడుకులకు సమాన వాటాలు చేసి పంపిణీ చేసింది. తన పేరు మీద రెండు ఎకరాల భూమిని పట్టా ఉంచుకుంది. ఇది సహించలేని కోడలు నీవు చస్తే భూమి రాకుండా పోవడమే కాక నీ బిడ్డకు వాటా పంచాల్సి వస్తుందని పెద్ద కోడలు బద్ధం స్వరూప ఆమె కొడుకులతో కలిసి అత్త బద్ధం యాదమ్మతో గొడవకు దిగడమే కాకుండా కర్రతో విచక్షణారహితంగా దాడి చేసింది. 85 సంవత్సరాల వయస్సు కలిగిన యాదమ్మపై కోడలు స్వరూప పెట్టిన చిత్రహింసలను, కర్రలతో కొట్టిన గాయాలను భరించలేక స్పృహ తప్పి పడిపోయింది. జరిగిన సంఘటనపై గ్రామస్తుల సహకారంతో వలిగొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలుసుకున్న కుమార్తె యాదమ్మను వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకుని వెళ్ళి వైద్యం సేవలు అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యసేవల నిమిత్తం హైద్రాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా శుక్రవారం మార్గమధ్యలో మృతిచెందింది. కాటికి కరువై, కాటికి దగ్గరవుతున్న వృద్ధురాలిని కంటికి రెప్పలా కాపాడాల్సిన కోడలు స్వరూప మానవత్వం మరిచిపోయి సభ్యసమాజంలో తలదించుకునేలా చిత్రహింసలకు గురిచేసిన సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది. ఆస్తి కోసం వృద్ధురాలిపై పైశాచికంగా దాడి చేసి అత్త చావుకు కారణమైన కోడలుపై చట్టపరమైన కేసులు నమోదు చేసి మరి ఏ తల్లికి ఇలాంటి దుస్థితి దాపురించకుండా పోలీసు ఉన్నతాధికారులు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

### ఎస్సై డీ.మహేందర్‌లాల్ వివరణ

బద్ధం యాదమ్మపై కోడలు దాడి చేసిన విషయంపై ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమేనని, బాధ్యులపై కేసులు కూడా నమోదు చేశామని అన్నారు. చికిత్స పొందుతూ యాదమ్మ చనిపోయిన సమాచారం తెలిసిన వెంటనే యం.తుర్కపల్లికి వెళ్ళి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి సెక్షన్ 174 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు విడుదల



**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసినందున జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం ఆయన హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో పార్లమెంటు ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నుండే పార్లమెంటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున తక్షణమే పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు, వివిధ రకాల ప్రచార సామాగ్రిలు తొలగితంచాలని, 24,48,72 గంటలలో తొలగించాల్సిన వాటిని సకాలంలో తొలగించాలని, ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీని తక్షణమే పని ప్రారంభించేలా చూడాలని, నివేదికలను ఎప్పటికప్పుడు పంపించాలని, ఎన్నికలకు సంబంధించి తప్పనిసరిగా రూపొందించే సామాగ్రి, ఇతర సామగ్రిపై దృష్టి సారించాలని, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చయాలని, ఎ న్నికల విధులు నిర్వహించే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉపయోగించుకునే విధంగా ముందు నుండి చర్యలు చేపట్టాలని, ఏ ఒకరి నుండి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని, ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే స్పందించాలని, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటుతోపాటు ఎఫ్ఎస్‌టి ఎస్ఎస్‌టి టీములు తక్షణం పని ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్‌తో పాటు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను మీడియాతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని, సువిధ ద్వారా ఇచ్చే అన్ని అనుమతులకు తగు ఏర్పాట్లు చేయాలని, ప్రజాప్రతినిధ్య చట్టం కింద 129 సెక్షన్‌పై అందరికి అవగాహన కల్పించాలని, శాంతి భద్రతలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, బందోబస్తు ప్రణాళిక, ఎన్నికల వెబ్ పోర్టల్ అప్డేట్ చేయడం, నగదు మద్యం సీజ్ చేయడం, ఎన్నికల ప్రవర్తనా



నియమావళి తూచా తప్పకుండా అమలు చేయడం, ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం వంటి అంశాలపై దృష్టి సారించావలని కోరారు. అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్‌లు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఎస్పీ చందనా దీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏ ఆర్ ఓలు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు



**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని ఈ నెల 18న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, అలాగే పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు అనగా జూన్ 6, 2024 వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు ప్రతి సోమవారం వినతులను సమర్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

# లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్




**ప్రభాతవార్త, సూర్యాపేట :** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిందనందున జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున తక్షణమే పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు, వివిధ రకాల ప్రచార సామాగ్రిలు తొలగించాలని, 24, 48, 72 గంటలలో తొలగించాల్సిన వాటిని సకాలంలో తొలగించాలని, ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకటరావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, రెవెన్యూ అదనపు కలెక్టర్ బిస్ లత, ట్రేని ఎస్పీ రాజేష్ మీనా, నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త



తెలుగు భాష మాట్లాడే వారికోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని పోరాడి ప్రాణాలరి ్పంచిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని నేరేడుచర్లలో శనివారం వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పి ంచారు. నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. మొదట స్థానిక అన ్నపూర్ణ సమేత విశ్వేశ్వరాలయంలో వాసవి, వనితాక్లబ్ నూతన కార్యవర్గసభ్యులు స్వామివారిని దర్శించుకొనిపూజా కార్య క్రమాలు నిర్వహించి నూతన సభ్యత్వ సేకరణను ప్రారంభించారు. ఈ కార ్యక్రమంలో వాసవి వనితాక్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మినరసింహారావు, గెల్లి లక్ష్మి ప్రసన్న, ప్రధాన కార్యదర్శులు జూలూరి అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, గరిణె జ్యోతి, జోన్ చైర్మన్లు కొత్తా లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలతా కోటే శ్వరరావు, జిల్లా అధికారి రాచకొండ శ్రీనివాసరావు, మాజీ జోన్ చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు ఊట్కూరు నటరాజ్, మాజీ ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, తడకమళ్ల పరమేశం పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి చేయూతనిచ్చిన కాంగ్రెస్ నేత జక్కుల మల్లయ్య

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణం 18వ వార్డులో ఒక నిరుపేద కుటుంబం ఆర్థిక సమస్యలతో, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కుటుంబానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య 25 కేజీల బియ్య ం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీఎండి.అజీజ్‌పాషా ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలు ఈ పేద కుటుంబానికి అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మెట సుబ్బరాజు, బంటు సైదులు, జింజిరాల సైదులు, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డికి సన్మానం

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునన్న సందర్భంగా నూతన చైర్మన్ గుర్రం కవిత లక్ష్మినరసింహారెడ్డిని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు అంతటి వెంకటయ్య, మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, దేవాలయ చైర్మెన్ బండ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్ధం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎండి.అబ్దుల్ లతీఫ్ మాటా ్లడుతూ విద్యార్థులు పరీక్షలు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు పొందాలని సూచించారు. విదా ్య జీవితంలో 10తరగతి పరీక్షలు మొదటి అడుగుగా భావించి భవిష్యత్ చదువులకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు పలువురిని అలరించాయి. ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నాం

## హోటల్‌లో టీ తాగిన ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం ప్రభాతవార్త:



ఎప్పుడు విరామరం లేకుండా బీజీ షెడ్యూల్‌తో తిరిగే ఎమ్మెల్యే మందుల సామేల్ శాలిగౌరారంలోని రాజస్థాన్ టీ హోటల్ వద్ద శనివారం పావుగంట సేపు సరదాగా గడిపి టీ తాగారు. సామేల్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సమయంలో శాలిగౌరారం వచ్చినప్పుడు ఈ రాజస్థాన్ హోటల్‌లో టీ తాగి అక్కడనే స్థానికులతో మాట్లాడేది, హోటల్ ముందే ప్రెస్ మీట్‌లు పెట్టేది, ఎమ్మెల్యే అయినా తరువాత మళ్లీ తాను టీ తాగిన హోటల్‌కు శనివారం వచ్చాడు. హోటల్ సిబ్బందితో సరదాగా మాట్లాడి వారితో ఫోటో దిగారు. ఉద్యమ సమయంలో తన దగ్గర డబ్బులు లేకున్నా చాయ్ పోసేవారని, వారి మేలు తాను ఎప్పుడు మరువలేనన్నారు. హోటల్ యజమాని భీమారామ్, ఎమ్మెల్యే సామల్‌కు రాజస్థాని తలపాగాను పెట్టి సన్మానించారు.

## ఎన్నికల నియమావళిని అందరూ విధిగా పాటించాలి

**-ఎస్ఐ ఐలయ్య**

శాలిగౌరారం ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎలక్షన్స్ నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా ఎన్నికల నియమావళినీ అనుసరించి, శాలిగౌరారం ఎస్ఐ ఎం.ఐలయ్య తన యొక్క సిబ్బందితో యుక్తంగా వాహన తనిఖీలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేయరాదని, బెల్ట్ షాపులలో మద్యం అమ్మరాదని, రూ.50వేల నగదు కంటే ఎక్కువ డబ్బులను సరైన ఆధారాలు లేకుండా తమతో తీసుకెళ్లరాదని, అదేవిధంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు.

## ఈనెల 17న శ్రీ భక్తాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవాన్ని ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు పారునంది లక్ష్మణమూర్తి శర్మ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో వినాయక పూజ, నాగదేవత పూజ, నవగ్రహాల పూజ, ఆంజనేయ స్వామికి చందన అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవం దాత మాజీ ఎవంపీటీసీ సభ్యురాలు మన్నె రేవతి అంజయ్య అని తెలిపారు. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దాతల సహకారం అభినందనీయం

**.పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణి**

పెన్‌పహాడ్,16మార్చి,(ప్రభాతవార్త:




విద్యార్థులకు దాతలు అందించే సహకారం అభినందనీయం అని తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఎంపిహెచ్‌ఈవో చంద్రశేఖర రాజు తన తల్లిదండ్రులైన తంగేళ్ల వెంకట లక్ష్మమ్మ,లక్ష్మణ రాజు పేరున మండలంలోని 11 పాఠశాలల్లో పదవతరగతి విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం 325 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతుండగా,వారికి ఉచితంగా పెన్నులు,ప్యాడ్‌లు,పౌచులు,తదితర పరీక్షా సామాగ్రిని దాతగా అందించగా, విద్యార్థులకు పంపిణి చేసి మాట్లాడారు. దాత చంద్రశేఖర్‌రాజు తన తల్లిదండ్రుల పేరున గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకరికంటి రవి,మండల నోడల్ ఆఫీసర్ వస్రం నాయక్,ప్రమీల,ఆసియా,జమాల్‌షరీఫ్,సంద్యారాణి,విద్యార్థిని,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎల్లయ్య, ఎస్‌ఎంసి చైర్మన్ బిన్నారపు కనకయ్య, ఉపాధ్యాయులు అరుణ, వెంకటేశం, రాణి, మాధవి, గ్రామస్తులు స్థాపకిష్టయ్య, జింకల యల్లేష్, సాప శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 16 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈసందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీన ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సేవయే లయన్స్‌క్లబ్ లక్ష్యం

నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త

దాతల సహకారంతో సేవలందించడమే లయన్స్‌క్లబ్ లక్ష్యం అని లయన్ స్‌క్లబ్ గవర్నర్ సిహెచ్‌వి.శివప్రసాద్ అన్నారు. ఆయన శనివారం నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త లయన్ రావులపల్లి ప్రసాద్ సౌజన్యంతో రూ.79వేల విలువ గల ఫ్రీజర్లను వైకుంఠపురం, జానల్‌దిన్నె, ఫత్తేపురం గ్రామపంచాయితీలకు మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావుకు విరాళంగా ఇచ్చిన ట్రై సైకిళ్లను వికలాంగులకు, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గరిడేపలి ్ల ప్రాథమిక పాఠశాలక్మైక్‌సెట్‌ను అందజేసి స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో క్లబ్‌ను విజిట్‌చేసిన సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల సౌకర్యం కొరకు లయన్ స్‌క్లబ్ వివిధ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఛార్టర్ ప్రెసిడెంట్ కె.సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు పి.శ్రీరామ్‌రెడ్డి, కె.శ్రీనివాసరావు, సుంకర క్రాంతికుమార్, జోన్ చైర్మన్ వై.సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, వైస్ ప్రెసిడెంట్ కె.సూర్యనారాయణరెడ్డి, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్, చల్లా మాధవి, రాచకొండ విజయలక్ష్మి, సువర్ణ, చిన్నప్ప, ఆర్.శౌరి, మాతంగి సైదులు, చిత్రం విశ్వనాద్, గంట రంగారెడ్డి, కొంతం సైదిరెడ్డి, బి.సైదులు, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కవిత అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

నాగారం, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:-



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కవిత అరెస్టుకు నిరసనగా శనివారం నాగారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో అరగంట పాటు సూర్యపేట, జనగాం ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల మండల పార్టీ అధ్యక్షుడు కల్లేట్లపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈడి మోడీకి భయపడే కవితను అరెస్టు చేసారని ఆరోపించారు. మోడీ చేతిలో ఈడీ కీలుబొమ్మ అతని ఎద్దేవ చేశారు. రాజకీయ లబ్ది కోసమే మోడీ ప్రభుత్వం కవితను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండగాని అంబయ్య, చిల్లర చంద్రమౌళి, తరాల ఆంజనేయులు, ఈదుల కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి ఘనంగా ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 16 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీఆంజనేయస్వామివారి దేవాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమా లు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆకుపూజ, నాగవల్లి దళపూజ, అభిషేకం, ఆరగింపు, తీర్థప్రసాదాల గోష్టి ఘనంగా నిర్వహించారు. భక్తులు అధి క సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్య క్రమంలో అర్ చకులు, నర్సింహాచారి, భక్తులు పాల్గొన్నారు.



# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

మఠంపల్లి మార్చి 16 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని పశు వైద్యశాలలో ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి శంకర్ అన్నా రు.18 ఆవులు, 75 గేదెలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందని, సోమవారం కూడా మండలకేం ద్రంలో శిబిరం ఉంటుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీకాలు వేసిన తర్వాత పశువులను ఒకరోజుపాటు మేతకు వదలవద్దని అన్నారు. ఈ కార్య క్రమంలో గోపాలమిత్ర సిబ్బంది, రైతులు పాల్గొ న్నారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి - ఆలకుంట్ల బాలకృష్ణ

నాగారం, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:-

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి ఎంపీ టికెట్ కేటాయించాలని తెలంగాణ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి వడ్డెరలను విస్మరించడం బాధాకరమైన విషయం అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెరలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. వడ్డెర సంఘం అభివృద్ధికి వచ్చేస్తానని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర వెంకన్న, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దండుగుల సైదులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరగ దిండ్ల అంజయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేత రాంజీ నాయక్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామంలో మృతి చెందిన మాడోత్ బుచ్చ నాయక్ కుటుంబానికి శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ రాంజీ నాయక్ చౌహాన్ మనోధైర్యం కల్పిస్తూ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆకుటుంబం ఆర్థిక పరిస్థితిని గమనించి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో తండ పెద్దమనిషి లచ్చా నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్య నాయక్, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చందు నాయక్, మండల నాయకులు రమేష్ నాయక్, జిల్లా నాయక్, శ్రీకాంత్ నాయక్, బిచ్చు నాయక్, కార్తీక్, కల్లి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముల నరసింహులు కుటుంబానికి జెల్ల పరమేష్ ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:



గజ్వేల్‌కు చెందిన శ్రీరాముల నర్సింలు కుటుంబానికి రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన దాత జెల్ల పరమేష్ శనివారం రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. జర్నలిస్టు తిప్పారం కనకయ్య ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో శ్రీరాముల నర్సింహులు పరిస్థితిని తెలియజేయగా జెల్ల పరమేష్ మానవత్వం చాటుకుంటూ ఆర్థిక సా యం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు తిప్పారం కనకయ్య, రాజాపేట మండల జర్నలిస్టు జెల్ల పరమేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

నేరేడుచర్లటౌన్ మార్చి 16 ప్రభాతవార్త



కమ్మ సామాజికవర్గంలోని నిరుపేదలకు ఆర్థిక చేయూతనందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని నేరేడుచర్ల మండల కమ్మ సంఘం నాయకులు రావులపల్లి ప్రసాద్, సుంకర క్రాంతికుమార్‌లు అన్నారు. శనివారం సాయంత్రం నేరేడుచర్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పోరేషన్ ఏర్పాటుచేసి అగ్ర వర్ణాలకు చెందిన పేద కమ్మ కులస్తులకు ప్రోత్స హించేందుకు కార్పోరేషన్ ఏర్పాటువల్ల సిఎం రేవంత్‌రెడ్డికి కమ్మ సామాజికవర ్గం తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్య క్రమంలో కుంకు శ్రీనివాస్, అల్లు నాగభూషణం, యారవసురేష్, చిట్టిబాబు, రవి, అరబండి కిరణ్, సుంకరి ప్రదీప్తి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.